# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 5 | ఏప్రిల్, 2021 | పుటలు 20


## ఈ సంచికలో...


**2** సమాజ వార్తవాహిని

**3-4** కీర్తి కిరీటాలు

**5** సంపాదకీయం, ముఖాముఖీ

**6-7** బహిరంగ వేదిక

**8** ఆలంబన క్షేత్రం

**9-15** సౌభ్రాతృత్వ పేజీలు

**16** భువన కరణం

**17-18** వివాహ వేదిక

**19** సాంస్కృతిక సంపద

**20** ఐక్యవేదిక విశేషాలు


## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు పేజీ 14లో).

# సమాజ వార్తవాహిని

## ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ ఎన్నికలలో గెలిచిన మన వారు






ఎడమ నుంచు కుడి వైపుకి: శ్రీమతి బెలగాం కరుణ (శ్రీ బెలగాం జయప్రకాష్ నారాయణ గారి సతీమణి) పార్వతీపురం వార్డ్ కౌన్సిలర్ ఏకగ్రీవ ఎన్నిక ... పాలకొండ నగరపంచాయితీ 13వ వార్డు మెంబరుగా ఏకగ్రీవ ఎన్నిక, శ్రీమాన్ భాసూరూ కాంతారావు ... శ్రీమతి జ్యోత్స్న 91 వార్డ్ కార్పొరేటర్ ... శ్రీమతి బి.వి.యస్.యస్.దేవి (స్వాతి) గారు శ్రీ బెహారా భాస్కరరావు గారి సతీమణి) జీవీఎంసీ ఎలక్షన్స్ లో 92 వ వార్డ్ కార్పొరేటర్.

గెలిచిన వారిలో నిడదవోలు వార్డ్ కౌన్సిలర్ ముంగండ మణిక్యమాల గారు కూడా ఉన్నారు.

## కేటీఆర్ తో రాజశేఖర్ భేటీ

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక ఆందోళనకు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతాపత్రం సమర్పిస్తూ 12/03/21న తెలంగాణ మంత్రి కేటిఆర్ ను మంత్రి రాజశేఖర్ గారు కలిశారు.





VISAKHA UKKU PARIRAKSHANA PORATA COMMITTEE
VISAKHAPATNAM STEEL PLANT, VISAKHAPATNAM, ANDHRAPRADESH.
Sector-2, Ukkunagaram, Visakhapatnam - 530032. Email- visakhaukkuppc@gmail.com
Chairmans : Ch. Narasingarao, Mantri Rajasekhar, D. Adinarayana
Convenor : J.Ayodhyaramu Co-Convenors : Gandam Venkatarao, K.S.N.Rao

Dt. 12/3/21.

To
Shri K.T. Rama Rao garu,
Hon'ble Minister for Municipal Adm,
Industries & IT,
Govt. of Telangana, Hyderabad.

Respected Sir,

Sub:- Visakhapatnam Steel Plant.

We are very much thankful to you for your solidarity and support for agitation relating to VIZAG STEEL PLANT privatisation issue against Central Govt. anti public sector attitude.

We request you to visit our VIZAG STEEL PLANT which is pride of our Telugu people.

Thanking you Sir,

Regards

(GANDHAM VENKATA RAO)
Co-Convenor

(MANTRI RAJASEKHAR)
Chairman
12/3

## డాక్టర్ భీమారావు గారికి అవార్డు

డాక్టర్ రఘుపాత్రుని భీమారావు గారి పేరిట ఒక అవార్డు ని ఏర్పాటు చేసిన విషయం లేఖ పాఠకులకు గుర్తుండే ఉంటుంది. ఈ సందర్భంగా, ఒడిషా శాసనసభ గౌరవ స్పీకర్ డాక్టర్ సూర్య నారాయణ పాత్రో, మరియు ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ మంత్రి మరియు మాజీ ఐఐటీ ఖర్గ్ పూర్ విద్యార్థి డాక్టర్ తుషార్కంటి బెహెరా గార్ల చేతుల మీదుగా 28 మార్చ్ 2021న, భువనేశ్వర్ లోని ఇంజినీర్స్ (ఇండియా) యొక్క ఆడిటోరియంలో "ఇన్స్టిట్యూషన్ అవార్డు" అందుకున్నారు.






## కార్టూనిస్టుల డైరెక్టరీ ఆవిష్కరణ




21-3-2021 న జరిగిన కార్యక్రమంలో లాల్ (సదాశివుని లక్ష్మణరావు) కార్టూనిస్టు గారిచే సంకలనం చేయబడిన 170 మంది తెలుగు కార్టూనిస్టుల వివరాలతో "ఆలిండియా తెలుగు కార్టూనిస్టుల డైరెక్టరీ 2021" పుస్తకం ఆవిష్కరించబడింది.

విశాఖఉక్కు-ఆంధ్రులహక్కు, రైతు ఉద్యమం కార్టూను పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందడం జరిగింది

## శతదిన స్వరార్చన లో కుప్పిలి సోదరుల ప్రదర్శన




దక్షిణ కాలిఫోర్నియాలో నివసిస్తున్న శ్రీమతి పద్మ కుట్టి యొక్క విద్యార్థులు సాయి అనీష్ కుప్పిలి మరియు అఖిలేష్ కుప్పిలి, శంకర నేత్రాలయ USA - LA చాప్టర్ నిర్వహించిన 100 రోజుల క్లాసికల్ మరియు సెమీ క్లాసికల్ కచేరీలు "శతదిన స్వరచన" యొక్క 79వ రోజు తమ గణ కచేరీని ప్రదర్శించారు. నిధుల సమీకరణలో వారి పాత్రకి ప్రశంసా పత్రం ఇచ్చారు.

# కీర్తి కిరీటాలు

## ఉత్తమ మహిళా పోలీస్

పార్వతీపురంనకు చెందిన శ్రీమతి పక్కి లావణ్య గారు మహిళా పోలీసు గా విధినిర్వహణకై ఉత్తమ అవార్డును యస్ పి మేడమ్ చేతులమీదుగా అందుకున్నారు.

పోలీసు దళంలో పేరు పొందిన ఒక మహిళా అధికారి ఉండటం మన శిష్టకరణాలకు గర్వకారణం.

లేఖ తరఫున శ్రీమతి పక్కి లావణ్య గారికి అభినందనలు.



## గేట్ లో బొబ్బిలి విద్యార్థి ప్రతిభ

గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగు (గేట్) 2021 ఫలితాల్లో బొబ్బిలి విద్యార్థి సత్తా చాటాడు. నాయుడుకాలనీకీ చెందిన పట్నాయకుని వెంకట సంకీర్త్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సు ఇంజినీరింగు విభాగంలో అఖిల భారత స్థాయిలో 292 ర్యాంకు సాధించాడు. వెయ్యికి 60.33 స్కోరు దక్కించుకున్నాడు. పదోతరగతి వరకు బొబ్బిలి శ్వేతాచలపతి సంస్థానం ఉన్నత పాఠశాలలో, ఇంటర్ విశాఖి శ్రీచైతన్యలో చదివాడు. ధన్‌బాద్‌లో ఐఐటీ పూర్తి చేశాడు. తండ్రి సురేష్‌కుమార్ పురపాలక సంఘంలో ఆర్ఐగా పనిచేస్తుండగా, తల్లి పద్మజ గృహిణి. కుమారుడికి ర్యాంకుపై అనందం వ్యక్తం చేశారు.

*- మూలం: న్యూస్ టుడే*



## రియాలిటీ షోలో తెర వెనుక కథ

ఇండియన్ ఐడల్ 12' పోటాపోటీ లో ఉన్న షణ్ముఖాప్రియ అభిమానుల హృదయాల్లోకి దూసుకుపోతున్నది.. ప్రతి రియాలిటీ షోలో పాటల ప్రదర్శనను సిద్ధం చేసి, అమలు చేయడానికి ఆమె నిరంతర శ్రమ అభిమానుల మన్నలను చూరగొంటుంది.



షణ్ముఖప్రియ కేవలం నాలుగేళ్ల వయసులోనే గాయకురాలిగా గుర్తించబడింది.. ఆమె తల్లిదండ్రులు ఇద్దరూ సంగీతం తో అనుభవం కలిగిన వారు కావడం వలన, అలారం క్లాక్ ట్యూన్‌కు ఆమె రాగాలను వినిపించినప్పుడు, వారి కుమార్తె ప్రతిభను గుర్తించారు. చిన్నప్పుడు రియాలిటీ షోలలో పాల్గొని, గెలిచిన షణ్ముఖ ప్రియ, ఇప్పుడు, చివరకు ఇండియన్ ఐడల్ 12 తో వయోజన క్లబ్‌లోకి అడుగుపెట్టింది, అక్కడ ఆమె తన శ్రావ్యమైన, కనులకు ఇంపైన, ప్రదర్శనలతో అభిమానులను, న్యాయమూర్తులను మరియు ప్రత్యేక అతిథులను ఆకట్టుకుంటుంది. షణ్ముఖ ప్రియ బాలీవుడ్ ప్రవేశానికి అనుమాలిక్, కంపోజర్, వాగ్దానం చేసాడు. ఇది షణ్ముఖ ప్రియ ప్లేబ్యాక్ సింగర్ కావాలనే జీవితకాల కలను సాకారం చేయడానికి సహాయపడుతుంది.

వైజాగ్‌లో పుట్టి పెరిగిన ఆమె ఇండియన్ ఐడల్‌లోకి ప్రవేశించాలనే నిర్ణయం గురించి అడిగినప్పుడు, షణ్ముఖ మాట్లాడుతూ, "ఈ ప్రదర్శనలో పాల్గొనడం ఎప్పుడూ కలగానే ఉంది. నేను చూస్తూ పెరిగాను. నా తల్లిదండ్రులు కూడా నన్ను ఈ వేదికపై చూడాలనుకున్నారు. దీనికి ముందు నేను చేసిన ఇతర రియాలిటీ షోలు అన్నీ 15 మరియు అంతకంటే తక్కువ వయస్సు గలవారితో చేసినవి. సీనియర్ విభాగంలో ఇది నా మొదటి ప్రదర్శన."

### ఇండియన్ ఐడల్ టాప్ 4 లో ?

ధ్రువీకరించబడని వార్తల ప్రకారం ఇండియన్ ఐడల్ షోలో షణ్ముఖ ప్రియ టాప్ 4లో చోటు చేసికుని ఉండవచ్చు. (ఇక్కడ చూడండి)

ఆమెను విజయం వరిస్తుందని లేఖ ఆశిస్తోంది.

షూట్ చేయడానికి ముందు పోటీదారుడు ఎలా ప్రిపేర్ అవుతాడో షణ్ముఖ వివరించింది. "పాటల ఎంపిక ఎపిసోడ్ యొక్క థీమ్ మీద ఆధారపడి ఉంటుంది. కొన్నిసార్లు అతిథులను ఆహ్వానిస్తారు, తద్వారా ఇది కూడా ఒక పాత్ర పోషిస్తుంది. ట్రాక్‌లు ఖరారైన తర్వాత, మేము సిద్ధం చేయడానికి ఒక వారం సమయం ఉంది. నేను పాటల పంక్తిని పంక్తిగా వింటాను మరియు కాగితాలపై సంకేతాలతో వ్రాస్తాను. అప్పుడు నేను దానిని జ్ఞాపకం చేసుకుంటాను. ఇదంతా ఒక రోజు పడుతుంది. అప్పుడు మేము దానిని ఎలా చేయబోతున్నామో దానిపై ఖచ్చితంగా ప్లాన్ చేస్తాము. రెండవ రోజు నుండి అమలు, సంగీత అమరిక, వైవిధ్యాలు మరియు మెరుగుదలలపై మేము ఆలోచిస్తాము. ఐడల్ వద్ద ఉన్న వాయిస్ కోచ్‌లు ఈ దశలో మాకు సహాయపడతారు.

మేము సంగీతకారులతో కూర్చుని పాటను ఎలా ప్రదర్శించాలో నిర్ణయిస్తాము. అమరిక ఖరారైన తర్వాత, మేము సాధన చేస్తాము. సాంకేతిక రిహార్సల్స్ రెండు-మూడు రోజులు జరుగుతాయి మరియు తరువాత మేము షూట్ చేస్తాము."

idol పోటీ వేడి, వాడిగా మారుతున్న తరుణం లో, వారపు ఎలిమినేషన్లు, వాటి ప్రభావం పోటీదారులపై ఉద్వేగం తో కూడి ఉంటాయి. ఇప్పటివరకు ఈ ప్రయాణంలో సవాళ్ళ గురించి మాట్లాడుతూ, షణ్ముఖ "నేను ప్రతి ఎపిసోడ్‌లో, ప్రతి పాటలో కూడా వైవిధ్యాలను అందించడానికి ప్రయత్నిస్తున్నాను. నా వివిధ ప్రదర్శనలలో నేను చాలా మెరుగుపడుతూ, స్కాట్ గానం చేయడానికి ప్రయత్నించాను. 'దమ్ మారో దమ్' పాటలో నేను సంగీత పరమైన వైవిధ్యం చేసాను. మథర్స్ ప్రత్యేక ఎపిసోడ్ ద్వారా నేను పాడిన 'ఐసా క్యున్ మా' అనే పాట మెలోడియస్ గా నాకు సవాలుగా నిలిచి, నన్ను ఇంకో మెట్టు ఎక్కించింది.

అదే సమయంలో, న్యాయమూర్తులు ఇటీవల ఆమెను ప్రథమ స్థానపు మహిళా ఐడల్ గా గుర్తించారని చెప్పిన తరువాత షణ్ముఖ అదనపు ఒత్తిడి తీసుకోవడం లేదు. " వారి అభిమానానికి నా కృతజ్ఞతలు. ఇప్పుడు అందరికీ నా విషయం లో అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఇది వారి యొక్క అంచనాలను నిలిపే విధం గా నన్ను చాలా ప్రేరేపిస్తుంది. నేను ఎక్కువ గంటలు ఒత్తిడి లేకుండా సాధన చేస్తున్నాను. నేను పాడుతున్నదాన్ని ఆస్వాదించడానికి ప్రయత్నిస్తున్నాను."

తన తోటి ఐడల్ పోటీదారులను ప్రశంసిస్తూ, షణ్ముఖ, "ప్రతి ఒక్కరికీ వారి స్వంత ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. ఒకరు కంటే ఒకరు పోటీ పడుతూ తమ సత్తా చాటుకుంటున్నారు. ప్రతి ఒక్కరి వాయిస్ టోన్ మరియు నాణ్యత చాలా బాగుంది. అందరూ గొప్పగా పాడుతున్నారు. నేను ప్రతి ఒక్కరినీ నా పోటీదారుగా చూస్తాను."

బాలీవుడ్‌లో ప్రస్తుత సంగీత పోకడలపై షణ్ముఖ కూడా స్పందిస్తూ, రీమిక్స్‌ల కంటే ఒరిజినాలిటీని నేను ఇష్టపడతాను అన్నారు. ఆమె సంగీత పరిశ్రమలో తన భవిష్యత్తు గురించి చెపుతూ. "నేను ప్లేబ్యాక్ సింగర్ గా మరియు స్వతంత్ర కళాకారిణి గా కూడా అవ్వాలనుకుంటున్నాను. నేను సంగీతంలో వాస్తవికతను ఇష్టపడతాను. రీమిక్స్ పాటలు గురించి మాట్లాడుతూ, పాట యొక్క లయ ను మార్చవచ్చు, కానీ అది 'ఓహ్, ఏమి జరిగింది!' అనిపించకూడదు. సరైన అనుభూతి ఉండాలి."

తన పని తీరులో విమర్శలతో వ్యవహరించేటప్పుడు, ఆమె ఇలా చెపుతున్నారు "కొన్నిసార్లు విషయాలు మా నియంత్రణలో ఉండవు మరియు పనితీరు అనుకున్నట్లుగా జరగదు. కానీ దానిపై విచారిస్తూ కూర్చోవడం సరికాదు. దాని వలన రాబోయేది కూడా పాడైపోవచ్చు. నేను బాగా పాడ లేకపోతే, ఎక్కడ తప్పు జరిగిందో నేను ఆలోచిస్తాను. తరువాత సమయం నుండి తప్పులు జరగకుండా సాధనచేస్తూ ముందుకు పోతాను."

*- మూలం: న్యూస్18 వ్యాసం*

# కీర్తి కిరీటాలు

## కోరుకొండకు వెంకటసాయి ఎంపిక



కోరుకొండ సైనిక పాఠశాలకు ఉషోదయ పబ్లిక్ స్కూల్లో చదువుతున్న కరకవలస వెంకట సాయి గుణవర్ధన్ అఖిలభారత స్థాయి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. తండ్రి నరసింహ మూర్తి రాజాం సిటిఓ ఆఫీసులో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. తల్లి భవాని గృహిణి, విద్యార్థి విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, కరస్పాండెంట్ శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

## గండ్రేటి భార్గవి సి.యమ్.ఏ పరీక్షలో 3వరాంకు



గరివిడికి చెందిన శ్రీ జి వి రామనమూర్తి గారి కుమార్తె చి. గండ్రేటి భార్గవి జాతీయస్థాయిలో సి యమ్ ఏ పరీక్షలో 85.50 శాతం మార్కులతో మూడవరాంకు సాధించారు. ఆమెకు అభినందనలు.

## భారతనిధి విద్యార్థుల ప్రతిభ

భారతనిధి ఫౌండేషన్, విశాఖపట్నం ద్వారా ఈ సంవత్సరం ఇద్దరు విద్యార్థులు ఛార్టర్డ్ అకౌంటెన్సీ పరీక్షను పాసయారు. వీరితో కలుపుకొని భారతనిధి ఫౌండేషన్ ద్వారా ఇంతవరకు 20 మంది విద్యార్థులు CA లుగా ఉత్తీర్ణులయారు. ఈ ఫౌండేషన్ 2008 సం లో విశాఖపట్నంలోని ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ అయిన మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ డి యస్ వి గోపీకృష్ణ గారు వారి తండ్రి గారైన లేటు డబ్బీరు భారతనిధి గారి పేరుతో స్థాపించి..వ్యవస్థాపక ఛైర్మన్ గా ఉన్నారు. ట్రస్టు ద్వారా వివిధ వినూత్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదే కాకుండా ఈ సంవత్సరం 5 గురు విద్యార్థులు సి యమ్ ఏ - ఇంటర్ (కాస్టింగు.. ఐసిడబ్ల్యుఏఐ) పాసయారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు, ట్రస్టు వారికి అభినందనలు. ట్రస్టు గురించి పూర్తివివరాలకు వెబ్ పేజి చూడగలరు bharatanidhifoundation.com

*- సదాశివుని లక్ష్మణరావు*

## రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్



కరకవలస నగేష్, విశాఖపట్నం జిల్లా, అనంతగిరి మండలం డముకు గ్రామం (అరుకు దగ్గర గ్రామం)లో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ గా గత 2సం"లుగా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు.

తేదీ 28-03-2021 ఆదివారం నాడు, అనంతగిరి పోలీసు శాఖ మరియు మెడికవర్ హాస్పిటల్స్ ఆరిలోవ, విశాఖపట్నం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం డముకు గ్రామంలో సామజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరుపున నిర్వహించారు.

ఈసందర్భంగా నగేష్ మరియు అతని తోటి సహచరులకు G. మాడుగుల CI గారు, మరియు అనంతగిరి SI గారు సంయుక్తం గా సన్మానం చేశారు. ఇవే కాకుండా రక్త దాన శిబిరాలను నిర్వహిస్తూ, తన సామజిక సేవల ద్వారా "నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్" లో తేది 01-03-2021 నాడు సభ్యత్వం పొందియున్నారు.

వీరు తమ సంక్షేమ సంఘం ద్వారా మరిన్ని సేవలు అందించి సమాజానికి మార్గ దర్శకులు అవుతారని ఆశిద్దాం.

## భారత్ వికాస్ పరిషత్ కార్యదర్శిగా అవిలాల శ్రీధర్

భారత్ వికాస్ పరిషత్ ఆంధ్రప్రదేశ్ నందు మూడు భాగాలు చేయగ అందులో పశ్చిమ ప్రాంతమైన రాయలసీమ జిల్లా లైన అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు మరియు నెల్లూరు జిల్లాలకు ముఖ్య కార్యదర్శిగా అవిలాల శ్రీధర్ గారిని ఎన్నుకున్నారు.






*వాణిజ్య ప్రకటనలు*

Ornamental Bouquets made of Wax
and other items Making and Sales
**Palteru Jaya Patnaik and Palteru Raju**
Visakhapatnam, Mobile no: 8790963732






# సంపాదకీయం

## శ్రీ శార్వరి నామ సంవత్సరానికి వీడ్కోలు శ్రీ ప్లవ నామ సంవత్సరానికి స్వాగతం

బంధువులకు లేఖ టీమ్ శ్రీ ప్లవ నామ సంవత్సర శుభాకాంక్షలు.

శార్వరి నామ సంవత్సరం మనకు చేదు అనుభవాలనే మిగిల్చింది. కోవిడ్ తగ్గుముఖం పట్టిందనుకున్న తరుణం లో - కోవిడ్ 2వ దశ. కరోనా మహమ్మారి మళ్ళీ రెండో దశగా అవతారం ఎత్తి, మానవాళి నెత్తిన కరాళ నృత్యం చేయడానికి సిద్ధమైంది. మన బంధువులందరూ జాగ్రత్తతో మెలిగి, కరోనా ను ఓడించవలసిన సమయం మొదలైంది. మనం ఎల్లప్పుడూ 'SMS' అనే అస్త్రాలను ఉపయోగిస్తూ, మన బతుకు బండిని నడిపించుకోవాలి.

ఏమిటి ఈ SMS అస్త్రాలు?

- S - Sanitization,- సానిటైజర్ ను ఉపయోగించడం లేదా చేతులు తరుచుగా కడుక్కోవడం
- M - Mask- మాస్క్ ధరించడం
- S - Social Distance- భౌతిక దూరం ( 6 అడుగులు కనీస దూరం పాటించడం).

ఈ అస్త్రాలను ఉపయోగిస్తూ, అప్రమత్తంగా ఉంటూ, అందరి క్షేమ, సుఖ, సంతోషాలకు భగవంతుని ప్రార్థిస్తూ, శ్రీ ప్లవ నామ సంవత్సరం లోనికి పయనం. సాగిద్దాం.

సంవత్సరాలు వస్తుంటాయి - సంవత్సరాలు పోతుంటాయి ... రోగాలు వస్తుంటాయి - రోగాలు పోతుంటాయి.



కరోనా లాంటి విపత్కర రోగాలు అప్పుడప్పుడు పులి మీద పుట్ర లా వస్తుంటాయి. ఆ సమయం లో మనకు కావలసింది - ఆత్మ స్థైర్యం. భగవన్నామ స్మరణతో - ఆత్మ స్థైర్యం, ధైర్యం, జాగరూకత కలిగి, తద్వారా విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే శక్తి భగవంతుడు మనకు ప్రసాదించాడు.

ప్రస్తుతం మనం అనిశ్చిత తో కూడిన భౌతిక ప్రపంచం లో జీవిస్తున్నాం. ఈ రోజు కరోనా వచ్చింది. రేపు ఏమి వస్తుందో తెలియదు.మనం అరిషడ్వర్గాలైన- కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అనే శత్రువులతో నిత్యం సహవాసం చేస్తూ, బతికేస్తున్నాము. వీటిని దూరంగా వుంచడం ద్వారా మనం నిత్య జీవితం లో ఆనందాన్ని, సంతోషాన్ని పొందవచ్చు. రోగాలకు దూరంగా ఉండవచ్చు.

భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఈ విధంగా చెప్పాడు: *"ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన భారతI ... సర్వభూతాని సమ్మోహం సర్గే యాంతి పరంతప II "* రాగ (కోపం), ద్వేషములు అనే ద్వంద్వములు - మోహం (భ్రాంతి) నుండి పుట్టుచున్నవి. ఈ భౌతిక ప్రపంచంలో ఉన్న ప్రతి ప్రాణి వీటిచే భ్రమింప చేయబడుతుంది.

ఈ యొక్క భ్రాంతికి మూల కారణం అజ్ఞానమే. ప్రతి జీవి ఆనందంగా ఉండాలనుకోవడం లో తప్పు లేదు. ఆ ఆనందాన్ని మనం అరిషడ్వర్గాలు అనే శత్రువులు ద్వారా పొందుతున్నాము. అది ఆనందం కాదు. భవిష్యత్ లో దుఃఖానికి మూల కారణం.

భౌతిక సుఖాలనిచ్చే వస్తు విషయముల నుండి మన మనస్సును, మన ఇంద్రియాలను - ఆనంద సింధువు, అనంతుడు అయిన ఆ భగవంతుని పై కేంద్రీకరిస్తే- సర్వం సుఖం. సర్వ కాల, సర్వావస్థ లందు శాంతి కలుగుతుంది. ఈ రోగాలు, ఈ కరోనా లాంటి మహమ్మారులు మనలను ఏమి చేయలేవు.

అందుకే - మంచి ఆలోచనలతో జీవిద్దాం. అందరికి ఈ ప్లవ నామ సంవత్సరంలో మంచి ఆలోచనలు కలగాలని, తద్వారా మంచి జరగాలని భగవంతుని ప్రార్థిద్దాం.

లోకాః సమస్తాః సుఖినో భవంతు.

మీ అందరి బంధువు
అనంత ప్రసాద్

# ముఖాముఖీ

## "నా కార్యకలాపాలన్నింటికీ నా కుటుంబమే నా వెన్నుముక"

*(ముఖాముఖీ నిర్వహించినవారు: లింబూరు శ్రీనివాస, వృత్తిస్థిత రాష్ట్రానికి లేఖ కరెస్పాండంట్)*



### మంత్రి సంధ్య రాజ్

| | |
|---|---|
| జన్మస్థలం | : అనకాపల్లి |
| విద్య | : బి.ఏ, బి ఎడ్, ఎం బి ఏ, |
| వృత్తి | : రాయపూర్ ఎల్ ఐ సి ఆ ఇండియాలో సీనియర్ అసిస్టెంట్ |
| భర్త | : మంత్రి వి. రాజు |
| వృత్తి | : ఫార్మాస్యూటికల్ కంపెనీలో రీజినల్ మేనేజర్ |
| తల్లిదండ్రులు | : కీ.శే. నాగుమంత్రి సత్య కామేశ్వర్ రావు మరియు కీ.శే. శ్రీమతి. దుర్గా |
| అత్తమామలు | : కీ.శే. మంత్రి వెంకట రావు మరియు శ్రీమతి. రాధాబాయి |

తన జన్మస్థలం అనకాపల్లి నుండి రాయపూర్ వరకు జరిగిన జీవితప్రయాణం గురించి శ్రీమతి మంత్రి సంధ్య రాజ్ తో మాట్లాడటం లేఖకు సంతోషంగా ఉంది. ఎల్ఐసిలో ఆఫీసర్ అవడంతో పాటు, ఆమె శాస్త్రీయ నృత్య నైపుణ్యాలు మరియు సంఘం చేరిక కార్యకలాపాలు సంపాదించారు. నిస్సందేహంగా, ఆమె బహుముఖ వ్యక్తిత్వంలో తనకంటూ ఒక ముద్రని సంపాదించగలిగారు.

*శాస్త్రీయ నృత్యకోసం మీరు ప్రధానంగా గుర్తించబడ్డారు. మీరు ఎలా రంగంలోకి వచ్చారో మాకు చెప్పగలరా?*

శాస్త్రీయ నృత్యాలలో నా ప్రవేశం నాకు సరిగ్గా గుర్తులేదు. నాకు 2 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, నేను నా పాఠశాల నుండి తిరిగి వచ్చేటప్పుడు భరతనాట్యం తరగతులను చూసేవాడిని మరియు ఇంటికి వచ్చిన తరువాత, నేను స్టెప్స్ పునరావృతం చేయడానికి ప్రయత్నించేదాన్ని. ఇది చూసిన నా తల్లిదండ్రులు గురు శ్రీ కృష్ణారావు గారు దగ్గర నన్నుచేర్పించారు. నా తల్లిదండ్రులు మళ్ళీ అనకాపల్లికి మారినప్పుడు, నేను కూచిపూడి గ్రామానికి చెందిన ప్రసిద్ధ కళాకారులు శ్రీమతి గంటి భవని గారు నుండి కూచిపూడిని నేర్చుకోవడం ప్రారంభించాను. అనకాపల్లిలో, గురు శ్రీ మధుసూదన్ రావు గారు నుండి భరతనాట్యాన్ని కూడా కొనసాగించాను. నా 3 సంవత్సరాల వయస్సులో రెండు శాస్త్రీయ నృత్యాలలో రంగస్థల ప్రదర్శన ఇవ్వడం ప్రారంభించాను. నేను చాలా అవార్డులు మరియు బహుమతులు గెలుచుకున్నాను మరియు చివరికి నన్ను దూరదర్శన్ కోసం కళాకారిణి గా ఎంపిక కాబడ్డాను..

*ఏదైనా చిరస్మరణీయ సంఘటన?*

నా రంగస్థల ప్రదర్శనలో, నేను అక్కినేని నాగేశ్వర్ రావు గారు నుండి బహుమతి అందుకున్నాను మరియు ఇది నా జీవితంలో మరపురాని క్షణాలు.

*మీ సంఘ కార్యకలాపాల గురించి ఎలా?*

నా తండ్రి, కీ.శే. సత్య కామేశ్వర్ రావు మరియు నా సోదరుడు సమాజం (సొసైటీ) కార్యకలాపాల్లో చురుకుగా ఉండేవారు. వారితో పాటు, నేను రాయ్‌పూర్‌లోని వివిధ స్థానిక సామాజిక కార్యకలాపాల్లో పాల్గొనేదాన్ని నేను రాష్ట్రంలో జాతీయ సమావేశాన్ని నిర్వహించడం మరియు యాంకరింగ్ చేయడంలో కూడా పాల్గొన్నాను. రాయ్‌పూర్‌లోని శిష్టకరణం అసోసియేషన్ పతాకంపై నేను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలను నిర్వహించేదానిని, కొన్నిసార్లు ఇతర సంఘ సభ్యులను కూడా ఆహ్వానించాను. నేను స్త్రీలకోసం ప్రత్యేకమైన కార్యక్రమాలను కూడా నిర్వహించాను. నా పబ్లిక్ రిలేషన్ మరియు వాయిస్ ఓవర్ కార్యకలాపాలు నాకు కీర్తిని సంపాదించాయి. నన్ను 'వాయిస్ ఐకాన్, 'ఆర్ట్ & కల్చర్ ఐకాన్' అని పిలుస్తారు.

*ఇతర సామాజిక కార్యకలాపాల గురించి కూడా విన్నాము. దాని గురించి ఏమిటి?*

అలా చెప్పుకోవడానికి పెద్దగా ఏమీ లేదు. నేను నా ఎల్ఐసి స్నేహితులు మరియు మా శిష్టకరణం శ్రేయోభిలాషులతో కలిసి పని చేసేదానిని, మురికివాడ పిల్లలు, వికలాంగ పిల్లలు, వృద్ధాప్య ఇంటి పెద్దలు, రోడ్డు పక్కన నివసించేవారికి మా సహాయాన్ని అందించాను. మేము ఆహారం, కిరాణా, బట్టలు, పుస్తకాలు మరియు అధ్యయన సామగ్రిని పంపిణీ చేసేవాళ్ళము.

*మీ ప్రేరణ కారకాలు ఏమిటి?*

తల్లిదండ్రులు నుండి, అత్తమామలు నా భర్త మరియు పిల్లలు నా కార్యకలాపాలన్నింటికీ నా కుంటుంబమే నా వెన్నుముక. సంఘం మరియు సమాజం కోసం చిన్న ప్రయత్నాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. కానీ కొన్నిసార్లు నేను ప్రజలను సమీకరించటానికి ఇబ్బంది పడుతున్నాను. నిరుపేదలకు సేవ చేయడానికి నా స్నేహితులందరూ నాతో చేరినప్పుడు నేను చాలా సంతోషంగా వుంటాను.

*మీ జీవితంలో మీకు నాలుగు పాత్రలు ఉన్నాయి. హౌస్ మేకర్, జాబ్, సాంస్కృతికమరియు కమ్యూనిటీ కార్యకలాపాలు. మిమ్మల్ని మీరు ఎలా నిర్వహిస్తారు?*

నా మొదటి ప్రాధాన్యత నా కుటుంబం కాబట్టి నేను ఇంట్లో నా విధులతో ఎప్పుడూ రాజీపడను. నేను ఇక్కడ పూర్తిగా హౌస్ మేకర్. నా కార్యాలయంలో అదే కేసు, ఎల్.ఐ.సి. నాకు అప్పగించిన బాధ్యతలతో నా ఉద్యోగాన్ని సమర్థించుకుంటాను. నిజాయితీగా చెప్పాలంటే, ఏదైనా సామాజిక లేదా సమాజ కార్యకలాపాలను చేపట్టడానికి మరియు నా సాంస్కృతిక రంగాన్ని కొనసాగించడానికి నాకు వారాంతాలు మిగిలి ఉన్నాయి. కొన్నిసార్లు, సెలవులు తీసుకుని పని రోజులలో కూడా నా అభిరుచులకు సమయం కేటాయించాల్సి ఉంటుంది. ఒక రోజు, అకస్మాత్తుగా మన సమాజంలో ఎంతో కోరుకునే సేవ అయిన పరిణయం వేదిక గురించి ఆలోచించాను. ఈ పనిని చేపట్టడం ద్వారా, నేను రెండేళ్ల కాలంలో 36 జంటలను విజయవంతంగా ముడిపెట్టగలిగాను.

*లైఫ్ ఇన్సూరెన్స్ లేదా హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకొని వారి జీవితాలను భద్రపరచడంలో మన శిష్టకరణం కమ్యూనిటీ సభ్యులలో ఉన్న అవగాహనను మీరు ఎలా అంచనా వేస్తారు? మరియు మీ సలహా ఏమిటి?*

మంచి జీవిత బీమా విధానాలతో తమను తాము భద్రపరచుకోవాలని మన శిష్టకరణం కమ్యూనిటీ సభ్యులను నేను నిజంగా కోరుకుంటున్నాను. వైద్య ఖర్చులు చాలా ఎక్కువగా ఉన్నందున ఇప్పుడు ఒక రోజుల్లో ఆరోగ్య బీమా చాలా అవసరం. దీనికి ఒక చిన్న నిబద్ధత, అవసరమైనప్పుడు నిజంగా భారీ ఆర్థిక భారం నుండి రక్షించబడతాము.

*శిష్టకరణం సిస్టకర్తం సమూహాల భవిష్యత్తు మరియు సభ్యులలో బంధాన్ని ఎలా చూస్తారు?*

మన శిష్టకరణాలు చాలా మేధావులు. మనమంతా బంధువులు, అందరూ కుటుంబ సభ్యుల్లాంటి వారు. మన సంఘాన్ని గౌరవించండి మరియు బంధాన్ని బలంగా ఉంచండి, తద్వారా ప్రతి రంగంలో విజయం సాధిస్తాము. మన అన్ని కార్యకలాపాలలో కొత్త తరం కూడా పాల్గొనాలి.

*మన లేఖా పాఠకులకు ఏదైనా చెప్పాలా?*

శిష్ట లేఖా నిజంగా సమాజ ప్రజలందరినీ ఒకచోట చేర్చే గొప్ప వేదిక. నేను లేఖలో భాగమైనందుకు చాలా గర్వంగా భావిస్తున్నాను. అందరూ బాగుండాలీ, అందులో మనముండాలీ.

*సంధ్య రాజ్ ఒక బహుముఖ వ్యక్తిత్వం మరియు వివిధ సందర్భాల్లో వివిధ సంస్థలచే టైటిల్స్ ద్వారా ఆమెను పిలవడం ద్వారా గుర్తించబడ్డారు. మేము ఇక్కడ కొన్నింటిని ప్రస్తావించాము, శక్తి మహిళ, సంపూర్ణ స్త్రీ, వుమన్ ఆఫ్ సబ్‌స్టాన్స్, ఆణిముత్యం, ది రియల్ వుమన్. మన సమాజం మరియు మొత్తం సమాజం యొక్క ప్రయోజనం కోసం ఆమె ఎక్కువ శక్తిని పొందాలని లేఖ కోరుకుంటుంది.*

# బహిరంగ వేదిక

## వాక్సిన్ -అనుమానాలు

వేక్సిన్ వేసుకోవాలా..? వద్దా?
పనిచేస్తుందా..? లేదా?
మళ్లీ సోకుతుందా..?సోకదా?
అందరం తెలుసుకోవాల్సిన విషయం.

వ్యాక్సిన్ పనిచేస్తాదా..? వేసుకోవచ్చా..? ఎనీ గ్యారంటీ...! మొదట వ్యాక్సిన్ అంటే ఏమిటి, ఎలా పనిచేస్తుంది, ఏ విధంగా తయారు చేస్తారు, మనం తీసుకోబోయేది ఏ విధంగా తయారు చేశారు, మన శరీరం నిర్మాణం, మన హెల్త్ ప్రొఫైల్ లాంటి చాలా విషయాల మీద ఇదంతా ఆధారపడి ఉంటుంది.

సాధారణంగా ఏదైనా నిజమైన వైరస్ మన శరీరంలోకి ప్రవేశిస్తే, వ్యాధినిరోధక కణాలు (యాంటీ బాడీస్) ఉత్పత్తి అయ్యి ఆ వైరస్ ని నిర్వీర్యం చేస్తాయి. ఇది సాధారణ జీవక్రియ... ఒకవేళ అలా జరగని పక్షంలో లేదా యాంటీ బాడీస్ తక్కువగా ఉన్న సందర్భంలో మనకి ఆ వైరస్ వలన కలిగే వ్యాధి వస్తుంది,.. అప్పుడు ఆ వ్యాధిని నిరోధించటానికి మన శరీరంలోని శక్తి సరిపోలేదు కాబట్టి యాంటీ వైరల్ డ్రగ్స్ లేదా ఇంకేవో వాడాల్సి వస్తాది... ఏదైనా వ్యాధి వచ్చిందీ అంటే, మనకి యాంటీ బాడీస్ అసలు లేవనీ లేదా తక్కువ ఉన్నాయని కూడా కాదు... ఒకేసారి మన మొఖం మీద గట్టిగా తుమ్మిన ఎవరైనా వ్యక్తికి ఆల్‌రెడీ కరోనా ఉండి ఉందనుకుందాం... ఒకేసారి లక్ష లేదా 4 లక్షల వైరస్ లు ప్రవేశిస్తే మన యాంటీ బాడీస్ సరిపోక కూడా వ్యాధి రావచ్చు... ఆ తర్వాత కొన్ని రోజులకి అదే తగ్గిపోవచ్చు లేదా ట్రీట్ మెంట్ తీసుకోవాల్సి రావొచ్చు...

ఇక వ్యాక్సిన్ విషయానికొస్తే,.. వ్యాక్సిన్ అంటే మందు కాదు... వ్యాక్సిన్ ని 5-8 రకాలుగా తయారు చేస్తారు... నిజమైన వైరస్ ని తీసుకొని, దాన్ని ఫార్మాల్డిహైడ్ లాంటి రసాయనాలతో చంపేసి, ఆ మృత వైరస్ ని శరీరంలోకి ప్రవేశపెడితే, నిజమైన వైరస్ వచ్చింది అనుకొని మన శరీరంలో యాంటీ బాడీస్ ఉత్పత్తి అవుతాయి... కొన్నిసార్లు సింగిల్ వైరస్ ని, మరికొన్నిసార్లు కీడు చేసే జీన్స్ ని తొలగించి, బతికున్న వైరస్ నే వ్యాక్సిన్ గా ఇస్తారు.

ఇంకొన్నిసార్లు హానికరమైన వైరస్ జీన్స్ స్థానంలో బ్యాక్టీరియా జీన్స్ పెట్టి, మిగతాది అంతా వైరస్ జీన్సే ఉంచి, రీ కాంబినెంట్ టెక్నాలజీ ద్వారా చేసిన వైరస్ ని ఎక్కిస్తారు. ఈ విధంగా చాలా రకాలుగా వ్యాక్సిన్ ని తయారు చేస్తారు...

కరోనా వైరస్ కి భారత్ బయోటెక్ తయారు చేసిన కోవాక్సిన్ అనేది కరోనా వైరస్ ని తీసుకొని, దాన్ని చంపి, చనిపోయిన కరోనా వైరస్ ని ఇంజెక్షన్ రూపంలో ఇస్తున్నారు...

ఆస్ట్రాజెనికా తయారు చేసిన కోవీషీల్డ్ అనేది కరోనా వైరస్ లాగా ఉండే ఎడినో వైరస్ ని తీసుకొని, రీ కాంబినెట్ టెక్నాలజీ ద్వారా చేసిన వ్యాక్సిన్... చనిపోయిన కరోనా వైరస్ ఎక్కించినా, ఎడినో వైరస్ తో చేసిన వ్యాక్సిన్ ఎక్కించినా శరీరంలో యాంటీ బాడీస్ ఉత్పత్తి అవుతాయి. ఈ రెండు మాత్రమే ఇండియాలో ఎక్కువ లభ్యమవుతున్నై కాబట్టి వీటి గురించి ప్రతి ఒక్కరూ పూర్తిగా తెలుసుకోవాలి...

మరి 100%పనిచేస్తాయా..?

వాళ్ళు చేసిన క్లినికల్ ట్రయిల్స్ ప్రకారం 62% ఎఫెక్టివ్, 90% ఎఫెక్టివ్, 70% ఎఫెక్టివ్ ఇలా ఇచ్చారు... దాని అర్థం వాళ్ళు క్లినికల్ ట్రయిల్స్ చేసినప్పుడు 100 మందికి ఇస్తే 70 మందిలో మాత్రమే యాంటీబాడీస్ ఉత్పత్తి అయ్యాయి అని అర్థం... సో ఏదీ 100% వర్క్ అవుట్ కాదు... మనకి పని చేయొచ్చు, చేయకపోవచ్చు...

వ్యాక్సిన్ తీసుకున్నాక కూడా కరోనా వచ్చింది, దీని అర్థం ఏమిటి..?

ఇక్కడ 2-3 కారణాలు ఉంటాయి..

1)ఆ వ్యాక్సిన్ మనకి ఎఫెక్టివ్ కాదు...

2)వ్యాక్సిన్ సమర్ధవంతమైనదే కాని మనలో కొన్ని కారణాల వలన యాంటీబాడీస్ కాంప్రమైజ్ అయ్యి ఉత్పత్తి అవ్వలేదు.

3)యాంటీ బాడీస్ ఉత్పత్తి అయ్యాయి కాని కొన్ని రోజులే ఉన్నాయి, అ తర్వాత ఎవరినుంచో కరోనా వచ్చింది.ఈ విధంగా చాలా కారణాలు ఉంటాయి...

మళ్ళీ వైరస్ విషయానికొస్తే....

మరి ఏ వ్యాక్సిన్ వేసుకోవాలి..?

భారత్ బయోటెక్ వాళ్లేమో చనిపోయిన వైరస్ ని ఎక్కిస్తున్నారు. ఆస్ట్రాజెనికా కోవీషీల్డ్ ఎడినో వైరస్ నుంచి తయారు చేసినది... ఏ ఇతర జబ్బులు ఉన్నా 97% భారత్ బయోటెక్ కొవాక్సిన్ వేసుకోవచ్చు... కారణం, ఆ ఇంజెక్షన్ వేసాక పెద్దగా రియాక్షన్స్ ఏమీ జరగవు... ఒక చనిపోయిన వైరస్ ని చూసి నిజమైన వైరస్ అనుకొని యాంటీబాడీస్ ఉత్పత్తి అవుతాయి... ఎక్కువ సంఖ్యలో యాంటీబాడీస్ ఉత్పత్తి అయితే అత్యంత పెద్ద జబ్బులు ఉన్నవారికి ఏమైనా అవుతుందా అనేది సరైన నిపుణులని అడిగి తెలుసుకోవాలి. కాని సాధారణంగా అందరూ తీసుకోవచ్చు... ఫైజర్ ఇంకేదో m- RNA వ్యాక్సిన్ ల విషయానికొస్తే, వ్యాక్సిన్ తీసుకున్నాక శరీరంలో కొన్ని రియాక్షన్స్ జరుగుతాయి, అది సెపరేట్ ఇక్కడ అప్రస్తుతం... అయితే కొవాక్సిన్ తీసుకున్నా, కోవీషీల్డ్ తీసుకున్నా అవి సమర్ధవంతంగా మనకి పనిచేస్తాయా లేవా అనే గ్యారంటీ అయితే లేదు... వ్యాక్సిన్ సమర్ధవంతంగా ఉండి, యాంటీ బాడీస్ ఉత్పత్తయినా, అవి ఎల్లకాలం ఉండే అవకాశం అందరికీ ఉండదు...

వేక్సిన్ వేసుకున్నా సరే, కొత్తగా కరోనా సంక్రమించబోదు అనేది అబద్ధం...

వేక్సిన్ వేసుకున్నా సరే, ఏదో కారణంతో కరోనా వైరస్ మన దేహంలోకి ప్రవేశించవచ్చు... అప్పుడు టెస్టులు చేస్తే పాజిటివే వస్తుంది... కానీ ఆ వైరస్‌ను చంపేయగల యాంటీ బాడీస్ మన దేహంలో ఉత్పత్తవుతాయి కాబట్టి ఆ వైరస్ మనల్ని ఏమీ చేయలేదు... ఇదీ క్లారిటీ...

మరి ఇంకేదో వైరస్ కి వ్యాక్సిన్ తీసుకుంటే, దానికి సంబంధించిన వ్యాధి ఎన్ని సంవత్సరాలు అయినా రాలేదు, అది 100% పనిచేసింది కదా, మరి కరోనా వైరస్ కి ఎందుకు అలా జరగదు అంటే... వేరే వైరస్ కి మనం వ్యాక్సిన్ తీసుకున్నాం, ఆ రోజుల్లో యాంటీ బాడీస్ ఉత్పత్తి అయ్యాయి, దానికి సంబంధించిన యాంటీ బాడీస్ మన శరీరంలో లేకపోయినా ఇప్పుడు ఆ వైరస్ బయట లేదు..; కానీ ఇప్పుడు కరోనా వైరస్ ప్రతి జిల్లాలో ఉంది, కాబట్టి ఇది డిఫరంట్... మరీ అతి పెద్ద వ్యాధులు, ఇతర అనారోగ్య కండీషన్స్ ఉన్న వాళ్ళు మినహా అందరూ తీసుకుంటే ఆ వైరస్ ని పూర్తిగా పారద్రోలవచ్చు... ఆ తర్వాత యాంటీ బాడీస్ ఉత్పత్తి కాకపోయినా, ఉత్పత్తి అయిన యాంటీ బాడీస్ నిర్వీర్యం అయినా ఏమీ కాదు...

కరోనా వైరస్ ప్రపంచం నుంచి వెళ్ళిపోయేవరకు ఖచ్చితంగా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. మనదేశంలో పూర్తిగా పోయినా, ఎక్కడో ఒక దేశంలో ఉంటే, ఎవరో ఒకరి ద్వారా మళ్ళీ వ్యాపిస్తుంది; అందుకే ఇంకో సంవత్సరం వరకు అందరూ కొంచెం ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది...

వ్యాక్సిన్ పూర్తి పరిష్కారం కాదు... కానీ చాలా ఉపయోగం ఉంది... వీలైనంత ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోవాలి, అందరూ జాగ్రత్తలు పాటించాలి...!వైద్యుల పర్యవేక్షణలో పై రెంటిలో ఏది తీసుకున్నా కూడా సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా రెసిస్టెన్స్ పవర్ ఇస్తాయి.*

*జె వి చంద్రబాబు.*
*హైదరాబాద్.8074800939.*



# బహిరంగ వేదిక

## బంగారయ్య స్కూల్

మునుపటి రోజులలో రాజమండ్రి ప్రజలకు విద్యను మన శిష్టకరనం ఫిలాంత్రోపిస్ట్ లేట్ * జన్నుమహంతి బంగారయ్య* (జెబిఎంసిఇఎస్ స్కూల్- జన్నుమహంతి బంగారయ్య* మునిసిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్) గారు విస్తరించారని మీకు తెలుసా. ఆయన 1885 వ సంవత్సరంలో ఒక పాఠశాలను స్థాపించారు, తరువాత అతని పేరు జన్నుమహంతి బంగారయ్య* మునిసిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్,ఉల్లితోట స్ట్రీట్, రాజమండ్రి, మరియు ఇప్పుడు దీనిని జన్నుమహంతి బంగారయ్య మునిసిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్ లేదా "బంగారయ్య స్కూల్" అని పిలుస్తారు. చాలా మంది విద్యార్థులు చదువుకున్నారు మరియు భారతదేశంలో,విదేశాలలో ఉన్నత శిఖరాలు అధిహరించారు ..వారు ఇప్పటికి తమ జన్నుమహంతి బంగారయ్య* స్కూల్ ని తన పాఠశాల ని గుర్తు చేసుకుంటూ ఉంటారు.




దివంగత జన్నుమహంతి బంగారయ్య గారు శిష్టకరణ కమ్యూనిటీకి గర్వించదగిన పూర్వీకుడు.

*- జె వి చంద్రబాబు*

## నిఖార్సయిన కరణం

నిఖార్సయిన కరణం..

సమాజపు శశి కిరణం..

నిశి కమ్మిన జనం కోసం....

పని చెప్పే వాడు కలానికి...

దశ దువ్విన దిశ కోసం ఎదురు చూస్తున్నాడు కాలానికి....

అతడి లెక్క చురుకు..

అతడి పలుకు ఎరుగదు బెరుకు...

అతడి నడక..

సమాజానికి నడవడిక..

అతడి మేధ ముందు ఏదీ సరితూగదిక....

పద్యం పఠిస్తే

అక్షరాలు గెంతులు వేస్తాయి ఆనందంతో...

గద్యం లిఖిస్తే

పదాలు పరవసిస్తాయి

ఆహ్లాదంతో....

అతడు లేని వూరు బేజారు...

వూరి ప్రజల సంపద మోతుబరులకి చేజారు.....

కరణం చేస్తే రణం...

ఎవరైనా చెప్పాలి శరణం....

ఎందుకంటే అతడి ఆయుధం కలం...

సృష్టిస్తుంది హాలాహలం.......

అందుకే నికార్సయిన కరణం...

సర్వ కళల ఆభరణం...

అతడి మాట శోచనీయం...

అతడి బాట ఆచరణీయం....

నేను ఎప్పుడు అవుతానో......

ఆ.... నికార్సయిన కరణం.....

కలాయుధ రణ ఘీంకారం.........

*- ఢిల్లీ శంకర్ పట్నాయక్ పక్కి.*

## శిష్టకరణ సంఘాలు వాటి పరిధి

ఎన్ని శిష్టకరణ సంఘాలైనా కానీయండి అవన్నీ ఒక స్థాయి కలిగిన... ప్రభుత్వ చట్టాల ప్రకారం రిజిస్టర్ అయి గుర్తింపు పొంది నియమ నిబంధనలు గల వాటితో అనుసంధానం ఐతే బాగుంటుంది... ఇలాంటివి.. గ్రామ స్థాయిలో 1 మండల స్థాయిలో 1 జిల్లా స్థాయిలో 1వివిధ నగరాల్లో బ్రాంచి స్థాయిల్లోకొన్ని సంఘాలు ఉండి రాష్ట్ర స్థాయిలో 1 వివిధ రాష్ట్రాలలో ఆయా పరిదిల్లో ఒకొక్కటి అఖిల భారత స్థాయి లో 1 ఉండి వాటికి మిగతావన్ని అనుసంధానించబడితే బాగుంటుంది.

అప్పుడు వాటి స్థాయిని, కార్యక్రమాలను,వారు గుర్తించి... సమస్యలను గాని, మరియే ఇతరములనైనా, రాజకీయపదవులు, వారి పరిధి లో పరిష్కరించి, ఆ పిదప అవసారుగుణంగా.. వారి వారి,సలహాలను,సూచనలను,వినతులను, సమస్యలను, సంప్రదింపులను పై అధీకృత సంఘాలకు పంపించాలి. ఇలా చేయడం వల్ల సంఘాల మధ్య అవగాహన కలిగి ఉండి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఘర్షణలు జరుగకుండా ఐక్యతా బావంతో ఉంటాయని నా అభిప్రాయం.... అప్పుడు కులం అభివృద్ధి పదం వైపు పయనిస్తుంది అంతే గాని............?

ఇది నా అభిప్రాయం అండేనండోయి

*- హరిబాబు బలివాడ*

## శిష్టకరణాలందరికీ ఒక విజ్ఞప్తి

మనకి BC -D వచ్చి ఇన్నిసంవత్సరాలైంది..(AP GO Ms No 13 dated 19-2-2009 SL No 44 Sistakaranam BC-D ) అవసరమున్నా లేకపోయినాసరే ప్రతీ కుటుంబపెద్ద బిసి-డి సర్టిఫికేటు తీసుకోవాలి...అది పిల్లల సర్టిఫికేటు తీసుకొనేటపుడు ఉపయోగపడుతుంది..అని చెప్పాము..

ఇంకా చాలా ఫేమిలీస్ నామోషీగా తీసుకోవడం మానేశారు..అది సరికాదు..ప్రతీ శిష్టకరణం ఇంటిలో కనీసం ఒకరైనా తీసుకోవాలి..అందరిళ్ళల్లో స్కూలుకి వెళుతున్న పిల్లలుంటారు..అవసరమున్నాలేకపోయినా ఒకటో తరగతి చదువుతున్నా సరే..బిసి-డి సర్టిఫికేటు తీసుకుని ఉంచుకోండి..మరలాఇంటిలో ఎవరికి కావాలన్నా ఇబ్బంది ఉండదు..ఈ విషయం 2009 లోనే అందరు శిష్టకరణాలకూ తెలిపాము..ఇప్పటికైనా ప్రతి ఫేమిలీలో ఒకరైనా బిసి-డి సర్టిఫికేటు తీసుకోండి..

భవిష్యత్తులో మీ కుటుంబంలో ఎవరికైనా బిసి-డి సర్టిఫికేటు కావాలన్నా ఇబ్బంది ఉండదు..పైగా మనవారు దేశవిదేశాలకు పోయి ఉద్యోగాలు /ఉపాధి వెతుక్కుంటుంటారు..ఆయా ప్రాంతాల్లో బిసి-డి సర్టిఫికేటు పొందడం కష్టమవుతుంది..కాబట్టి ఈ రాష్ట్రంలో ఉండగానే సర్టిఫికేటు తీసుకుని ఉంచుకోండి.

*- సదాశివుని లక్ష్మణరావు.*

# ఆలంబన క్షేత్రం

## పసిగుడ్డుకు కొండంత కష్టం

బుడిబుడి అడుగులతో సందడి చేయాల్సిన చిన్నారి... ఆసుపత్రి బెడ్‌పై అరుదైన వ్యాదితో అల్లాడుతోంది. పది కోట్ల మందిలో ఒకరికి వచ్చే ఈ వ్యాధిని నయం చేయించేందుకు ఆర్థిక స్తోమతలేక ఆ చిన్నారి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ప్రభుత్వం, దాతలు తమకు ఆపన్నహస్తం అందించి.. తమ కన్నుల వెలుగుకు ప్రాణ భిక్ష పెట్టాలని వేడుకొంటున్నారు. విశాఖ జిల్లా నక్కపల్లికి చెందిన ఎన్‌శేషగిరిరావు ఆర్ఎంపీగా సుపరిచితులు. ఆయన కుమారుడు నాగుమంత్రి రామన్ బెంగళూరులో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. రామన్, జ్యోత్న దంపతులకు రెండో సంతానంగా గత ఆగస్టులో పాప జన్మించింది. ఈ చిన్నారికి ఖ్యాతి అనే పేరు పెట్టారు.



పుట్టిన మూడు నెలల తరువాత ఖ్యాతి తల(మెడ) నిలబడకపోవడంతో విశాఖలోని ఓ ఆన్నత్రిలో చూపించారు. మెరుగైన వైద్యం కోనం బెంగళూరు లేదా హైదరాబాద్ తీసుకువెళ్ళాల్సిందిగా వైద్యురాలు నీఫారసు చేశారు. దీంతో బెంగళూరులోని బాప్టిస్ట్ ఆఅన్నత్రిలో పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్ అగ్నేశ్ మాథ్యూకు చూపించారు. పాపను పరీక్షించిన ఆయన అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (వెన్నుముక కండరాల క్షీణత) వ్యాధిగా ధ్రువీకరించారు. ఇది జన్యు సంబంధమైన వ్యాధిగా గుర్తించారు. ఈ పాపకు వైద్యం చేసేందుకు అవనరమైన జోల్‌గెన్‌స్మా(సింగిల్ డోస్) ఇంజక్షన్‌కు రూ.16 కోట్లు ఖర్చవుతుందని తెలిపారు. ఇది విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉండడంతో పన్నులతో కలిపి రూ.28 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఆలస్యం చేస్తే పాప ప్రాణాలకు ముప్పు ఉందని వైద్యులు చెప్పినట్టు రామన్ 'ఆంధ్రజ్యోతికి చెప్పారు. దాతల సహాయార్థం క్రౌడ్ ఫండింగ్ ఏర్పాటు చేశామని, విదేశాల నుంచి ఎవరైనా దాతలు సాయం చేయవచ్చునని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, సీఎం జగన్ స్పందించి తమ బిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలని వేడుకున్నారు.

*- మూలం: ఆంధ్రజ్యోతి దినపత్రిక*

విరాళాలు ఇవ్వడం కొరకు ఈ సైట్ లను సందర్శించండి:

gofundme
https://www.gofundme.com/f/help-baby-khyati

ImpactGuru
https://www.impactguru.com/fundraiser/help-baby-khyati

వివిధ మాధ్యమాల్లో చిన్నారి ఖ్యాతి

BBC NEWS: https://www.youtube.com/watch?v=c8EO4T4Gz4Q

ABN ఆంధ్రజ్యోతి: https://www.youtube.com/watch?v=UJL7hTr8bj4

YouTube: https://www.youtube.com/channel/UCPGwVT69xRWObtQS53obZ4A

twitter: https://twitter.com/HelpKhyati

facebook: https://www.facebook.com/helpkhyati
https://www.facebook.com/khyatifightssma/


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి.

SOLEN PHARMACEUTICALS Enriching lives......

సంప్రదించండి : 8074800939


## శిష్టకరణం విద్యార్థుల కోసం ఉపకార వేతనాలు





శ్రీ కరకవలస సీతారామ మూర్తి పట్నాయక్ & శ్రీమతి కరకవలస నవనీతం స్కాలర్‌షిప్

శ్రీ వురిటి వెంకట రమణ & శ్రీమతి వురిటి గిరిజ స్కాలర్‌షిప్

- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

## అగ్ని ప్రమాద బాధిత గిరిజనులకు సహాయం

విజయనగరం జిల్లా బొండపల్లి మండలంలోని కొండపాలెం గిరిజన ప్రాంతంలో ఈ మధ్య అగ్ని ప్రమాదము సంభవించి గ్రామం అంతా కాలిపోయి 41 కుటుంబాల గిరిజనులు రోడ్ పాలు రోదన చెందటంతో బొండపల్లి మండలంలోని ఈనాడు పత్రిక రిపోర్టర్ శ్రీ రాపేటి శ్యామల రావు గారు పిలుపు మేరకు ఆ గిరిజన గ్రామా ప్రజలకు సాహయర్థాం శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్పర్సన్ అయిన మన కీర్తి పట్నాయక్ గారి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపల్లి గ్రామం ఆశావర్కర్లు, వాలంటరీ, రమేష్, హెల్త్ సెక్రటరీ దేవుడు బాబు, సాగర్, అంగన్వాడీ టిచర్, కృష్ణమ్మ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## అవిలాల లో హంసవాహనోత్సవం

మనం కరణాలు, శిష్టకరణాలు అందరం చిత్రగుప్త వారసులం, ఆ చిత్రగుప్తుడు బ్రహ్మ అంశతో జన్మించిన మన కుల మూల పురుషుడు, కావున ఆ సరస్వతి దేవి వాహనమైన హంసవాహనం మనకు ఆనవాయితీగా వస్తున్నది, సుప్రసిద్ధ కాణిపాకం నందు ఆ వినాయకునికి మన కరణం కులస్తులచే హంసవాహనం వినాయకచవితి మరుసటి రోజు తొలి వాహనం నిర్వహించబడును. అలాగే పలమనేరు శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం నందు రథసప్తమి మరుసటి రోజు పలమనేరు కరణం సంఘం వారిచే నిర్వహించబడును, అలాగే బంగారు పాళ్యం మొగిలి శివాలయం నందు కూడా హంసవాహనం మన బంగారు పాళ్యం కరణం సంఘం వారు నిర్వహించెదరు.ఇలాగే కాణిపాకం పట్నం గ్రామంలో, చిత్తూరు నందు హంసవాహనం మన కులస్తుల చే నిర్వహిస్తున్నారు ఈ సాంప్రదాయం కొనసాగాలన్న దృక్పథంతో కరణం యువత ఆధ్వర్యంలో అవిలాల శ్రీదర్, నటశేఖర్ మరియు అవిలాల లోని కరణం కులస్తుల సహాయంతో ఈ కార్యక్రమాన్ని 2015 లో ప్రారంబించారు.అప్పటి నుండి ప్రతి సంవత్సరం శివరాత్రి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు మన కరణం కులస్తులచే శ్రీ పిళ్ళారేశ్వర స్వామి ఆలయం అవిలాల యందు శివ పార్వతుల ఇరువురికీ హంసవాహన గ్రామోత్సవం నిర్వహించుచున్నాము.

ఆ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం 14-03-2021 వ తేదీ ఆదివారం ఉదయం 9 గం శ్రీ పిళ్ళారేశ్వర స్వామి కి, పార్వతీ దేవికి మన కరణం కులస్తులచే రుద్రాభిషేకం నిర్వహించారు తరువాత మద్యాహ్నం టి.కె.సురేష్ దంపతులచే అన్నప్రసాద వితరణ జరిగింది.తదుపరి సాయంత్రం మన శిష్టకరణ ఓబీసీ కన్వీనర్ డి.వి.క్రిష్ణారావు గారు ఈ వాహన సేవకు విచ్చేశారు. మరియు ఆంధ్రప్రదేశ్ కరణం సంఘం నుంచి అషోక్ కుమార్ గారు, రమణన్ గారు, మరియు శిష్టకరణం యువత మానాపురం.సురేష్, బందరు నుండి రమేష్ ముఖ్యంగా క్రిష్ణాపట్నం నుంచి మన కరణం వారు పదిమంది, బంగారు పాళ్యం నుండి 5 మంది, తిరుపతి నుంచి పది మంది ఇలా అందరూ అవిలాలకు విచ్చేశారు.

ముందుగా సాయంత్రం 5 గంటల కు ప్రతి కరణం కుటుంబం నుంచి పూలు, టెంకాయ పూజా సామాగ్రి తట్ట లో ఉంచుకుని అవిలాల రామమందిరానికి చేర్చుతారు, 6 గంటల కు ఆలయ కమిటీ వారైన మునిక్రిష్ణా రెడ్డి, శాంబ శివ రావు, సుబ్బులు శెట్టి, మునిక్రిష్ణ పిళ్ళై, రామమూర్తి, సరోజమ్మ గారు అందరూ అవిలాల శ్రీదర్ ఇంటికి చేరుకుని అక్కడ నుండి మేళతాళాల నడుమ గొడుగు మరియు సారెకు అందరూ హరతి ఇచ్చి బయలుదేరి రామ మందిరము చేరుకుని అక్కడ అందరితో (కరణం కులస్తులు) కలసి ఊరేగింపు గా బయలుదేరి మార్గమధ్యంలో గంగమ్మ తల్లి కి టెంకాయ కొట్టి ముందుగా శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయం తరువాత శ్రీ పిళ్ళారేశ్వర ఆలయం చేరుకున్నారు. అక్కడ మన హంసవాహనం మీద ఆ పార్వతీ పరమేశ్వరులు ఇరువురినీ అలంకరించి మంగళ మేళం, పంబ జోడు, కోలాటాల తో, చెక్క బజనతో ఊరేగింపు మొదలుపెట్టి అవిలాల గ్రామమంతా ఎంతో నయనానందకరంగా గ్రామ ప్రజలందరికీ ప్రసాద వితరణ చేస్తూ అందరికీ దర్శనం కలిగించి మరల కపిలేశ్వరస్వామి ఆలయం చేరుకుని ముగించారు ఇలా ఈ సంవత్సరం కూడా నిర్విఘ్నంగా వాహన సేవ జరిపించారు.ఈ కార్యక్రమంలో అవిలాల శ్రీదర్, నట శేఖర్ గారు, అవిలాల మునిక్రిష్ణ పిళ్ళై గారు, చిగురువాడ.మునిక్రిష్ణ పిళ్ళై గారు, అవిలాల.నాగభూషణం గారు, మునస్వామి పిళ్ళై గారు, శివధనముని పిళ్ళై, రఘు, కె.రవి, జీవన్ కుమార్, కె.గిరి పిళ్ళై, సి.హరనాథ్ , సి.బాబు పిళ్ళై, సి.రామ ప్రసాద్, సి.గిరీ, సి.హరీశ్వర్, వెంకటేష్ బాబు, గిరీష్, లక్ష్మీ పతి పిళ్ళై, దేవేంద్ర పిళ్ళై, బాల క్రిష్ణ పిళ్ళై, తేజు, హరికృష్ణ, మునేశ్వరి, అషోక్ కుమార్, వంజవాకం. వెంకటేష్, గోపి, రాజేంద్ర ప్రసాద్, సుబ్రమణ్యం, మునిరాజ పిళ్ళై, వి.రమేష్, సుదాకర్ పిళ్ళై, లోకనాథ పిళ్ళై, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## వెల్లువెత్తిన విశాఖ శిష్టకరణ సేవా సంఘం మహిళా చైతన్యం

మహిళలకు గౌరవం ఇవ్వాలి అనే ఆలోచన తో సంఘం ముందడుగు వేసి, మార్చి 8వ తేదిన మహిళా దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహణ చెస్తే బాగున్ను అనుకున్నా, కొన్ని అనివార్య కారణాలు వల్ల ఈ కార్యక్రమం ఎట్టకేలకు 14న నిర్వహించడం జరిగింది.

తోలుత కార్యవర్గ సభ్యులు అఖిల భారత వివాహ పరిచయయ వేదిక వ్యవస్తాపకులు కీ శే ఏవి జగన్నాధరావు పట్నాయక్ గారు, మరో ప్రముఖులు కీ శే కృష్ణమూర్తి పట్నాయక్ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి వదు వరుల వివరాలు తో కూడిన బుక్ లెట్ ఆవిష్కరణ జరిగింది.

ఆ తదుపరి, బెహరా స్వాతి గారు జోత్స్న గారు కార్పొరటర్స్ గా విజయం సాధించిన సందర్భంగా సభ అభినందనలు తెలియజేసినది.

"వివిధ రంగాలలో నిష్టతులైనమహిళల ను గౌరవించాలను కున్నాం సింపుల్ గా మా కమిటీ మహిళాకె గౌరవించి కార్యక్రమం ముగించాం. అనుకున్న సమయానికి కార్యక్రమం సమపాలన చేయడం జరిగింది పలువురు ఆధునిక మహిళల పాత్రల గురించి చెప్పిన తీరు ప్రసంశనీయం అయితే మహిళా దినోత్సవం రోజు మాట్లాడవలసిన ఆడపడుచులు ఈ రోజు మాట్లాడుతుంటే నాకు ఆపమని చెప్పె ధర్యం చాలలేదు అద్భుతమైన వారి వాక్కు మహిళా దినోత్సవం రోజు చూడవలసిన నేను ఈ రోజు చూడడం నా జన్మదన్యమైంది ఒక మహిళ పురుషులు లో జీవితగమనం గురించి తెలుసుకోవడం నా అదృష్టం మిగతా రోజులు లో మహిళలు ఇంత భావోద్వేగం తో ఉండటం నేను చూడలేదు వారందరికీ పేరు పేరున హృదయ పూర్వక అభినందనలు" అని బలివాడ హరిబాబుగారు ఈ కార్యక్రమం గురుంచి ఇచ్చిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కార్యదర్శి ఇతర కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున బంధువులు పాల్గొన్నారు.

### సన్మాన గ్రహీతలు:

- పొట్నూరు పద్మావతి
- పొట్నూరు నిర్మల దేవి
- కూరాడ పావని
- వప్పంగి రమామని
- శేఖరమంత్రి సుజాత
- వప్పంగి కృష్ణ కుమారి
- పట్టపు సంధ్య
- జగ్గుమంత్రి వరలక్ష్మి
- కన్నం శ్రీదేవి
- కుప్పిలి ప్రియాంక
- పి నిర్మల పట్నాయక్
- బందులుప్పి భాఘ్యలక్ష్మి
- గోడబ మాధవి లత
- సరోజినీ
- బట్లంకి రాణి
- బలివాడ సంధ్య

## ఈడబ్ల్యుఎస్ సర్టిఫికేట్ల కొరకు తనను సంప్రదించమని బి. ఆర్. ఎమ్. పాత్రో సూచన

గౌరవ శిష్టకరణ సభ్యులకు నమస్కారం.

రాష్ట్రం లో ఎవరికైయినా విద్యార్థులు గాని, పెద్దలకు గాని EWS (ఎకనామికల్లి వీకర్ సెక్షన్) సర్టిఫికెట్ అప్లై చేసి రాని వారు వుంటే దయచేసి నా నెంబర్ కు వాట్సాప్ చెయ్యవలిసినదిగా కోరుతున్నాను. నాకు ఒక మన సభ్యుడు ఈ విధంగా ఇబ్బంది పడి నాకు ఫోన్ చెయ్యడం జరిగింది, వెంటనే నేను గౌరవ రాష్ట్ర BC బోర్డు సభ్యులు శ్రీ పక్కి. దివాకర్ గారితో మాట్లాడడం జరిగింది, వారు సహృదయం తో వెంటనే ఇలా ఎవరైనా ఉంటే తన దృష్టిలో కి తీసుకొని రమ్మన్నారు, అందుకే ఇలా ఎక్కువ మంది ఉంటే ఒకేసారి వారికి అందజేయడం జరుగుతుంది, వారికి పరిష్కారం జరుగుతుంది.

*- బి. ఆర్. ఎమ్. పాత్రో*

*స్టేట్ శిష్టకరణం OBC కన్వీనర్*

ఫోన్ నంబరు: 93963 61078

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## ఐక్యతతో ఓబీసీ సాధించుకుందాం

శిష్టకరణాలందరూ ఐక్యంగా ఉండి కేంద్రంలో ఓబీసీ సాధించుకుందామని శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ అనూష పట్నాయక్ అన్నారు. స్థానిక సీతారామ కల్యాణ మంటపంలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, దివంగత ముఖమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి శష్టకరణాలను బీసీ లోకి మారిస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి శిష్టకరణ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యశ్రమం లో సంఘ ప్రతినిధులు సుధాకర్, శంకరరావు, అనంద్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

*- మూలం: సాక్షి దినపత్రిక*



## ఓబీసీ సాధనే ధ్యేయం

శిష్టకరణ సామాజిక వర్గాన్ని ఓబీసీ జాబితాలో చేర్చే ప్రయత్నం త్వరలో ఫలించనుందని, ఓబీసీ సాధ్రనే లక్ష్యమని రాష్ట్ర శిష్టకరణ సంఘం ఓబీసీ కన్వీనర్ ఎం. సింహగిరి పట్నాయక్ అన్నారు. శిష్టకరణ సంఘం అధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ శిష్టకరణ సామాజిక వర్గం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఓబీసీలో చేరే ఫల్యం కానుందన్నారు. ఇటీవల తాను దిల్లీలో ఎన్‌సీబీసీ అధ్యక్షులు భన్వర్‌లాల్‌ను కలుసుకొని ఓబీసీ గురించి వివరించామన్నారు. శిష్టకరణ కార్పొరేషన్ డైరక్టర్ ఎస్,కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట సంఘం అధ్యక్షులు హోలుమహంతి ఉమామ హేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

*- మూలం: ఈనాడు దినపత్రిక*




## క్షయ వ్యాధి పై అవగాహన



విశాఖ నగరం లోని ఒక నిరాశ్రయుల గృహంలో ది పీఎంపీ అస్సోసిషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం , వారొత్యవంలో భాగంగా నిర్వహించిన అవగాహన శిబిరంలో ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 4000 మంది క్షయ వ్యాధిని పడుతున్నారని అని , వ్యాధిని ఆరంభంలో గుర్తిస్తే సకాలంలో చికిత్స పొందితే మన దేశంలో 2025 కు పూర్తిగా నివారించ వచ్చును లక్షణాలు అనగా 2 వారాలకు మించి జ్వరం , దగ్గు , ఆకలి లేకపోవడం బరువు తగ్గడం కఫం లో రక్తం పాడడం లక్షణాలు ఉంటాయి వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి . అలాగే ఎయిడ్స్ , దీర్ఘకాలిక రోగాలు పోషకాహార లోపం ఉన్న వారిలో క్షయ వ్యాధి రావచ్చు వ్యాధి నివారణకు ర్టీపీసీర్ టెస్ట్ సిబినట్ టెస్ట్ చెస్ట్ ఎక్సరే కఫం టెస్ట్ పరీక్షలు చేసుకొని క్షయ నిర్ధారణ , ఉంటె , ప్రభుత్వమే ఉచితంగా 6 నుండి 9 నెలలు వరుకు మెడిసిన్స్ ఇచ్చి పోషక ఆహారం కోసం నెలకు 500/- రూపాయలు బ్యాంకు లో జమచేయును .క్షయ వ్యాధి ఉన్న వారిలో కరోనా రావడానికి అవకాశం ఎక్కువ .అలాగే కరోనా జాగ్రత్త లు అనగా మాస్క్ పెట్టుకోవడం , చేతులు సోప్ తో కడుక్కోవడం , సామాజిక దూరం పాటించడం కోవిద్ వాక్సిన్ డాక్టర్ సలహాతో ప్రతి ఒక్కరు తీసుకోవడం డాక్టర్ సురేష్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో నిరాశ్రయుల గృహం సిబ్బంది , కే ఎం కే ప్రసాద్ కే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 25న శ్రీకాకుళం సర్వసభ్యుల సమావేశం..!

శిష్టకరణ పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 వ తేదీన సంఘ సర్వ సభ్య సమావేశం జరుగుతుందని ఆ సంఘ ప్రధాన కార్యదర్శి ఆర్వీఎన్ శర్మ పేర్కొన్నారు. స్థానిక కమర్షియల్ టాక్స్ గెస్ట్ హౌస్ లో జరిగిన శిష్టకరణ సామాజిక భవన నిర్మాణ కమిటీ సమావేశంలో సభ్యులచే పలు అంశాలపై చర్చించింది. ఈసందర్భంగా శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకూ కమ్యూనిటీ భవనం నిర్మాణం లో జరిగిన అంశాలను వివరించి నివేదికను కమిటీ ముందుంచారు. గత కాలంలో వచ్చిన నిధులు , రావలసినవి తెలుపుతూ భవన నిర్మాణం చాలా వరకు సాగుతూన్నప్పటికీ ... నిధుల కొరత కారణంగా త్వరితగతిని సాధించ లేకపోతున్నామన్నారు. ఈనేపథ్యంలో చాలావరకు మన సంఘ ప్రముఖుల నుండి లోన్ రూపం లో కొంతమేరకు మొత్తాన్ని సమకూర్చి ముందుకు సాగమన్నారు. అంతేకాకుండా నిధుల కొరత కారణంగా అసంపూర్తిగా ఉన్న పనులను కమిటీ ముందు పెట్టారు.. ఈమేరకు సంఘం జిల్లా శాఖ కోశాధికారి ఉరిటీ రాధాకృష్ణ,ఉరిటీ కిరణ్ లు స్పందిస్తూ ఫ్లోరింగ్ అయ్యే మొత్తాన్ని వారి కుటుంబ సభ్యుల సంయుక్త సహకారంతో వెచ్చిస్తామన్నారు. అదేవిధంగా గజపతి హోటల్ అధినేత *తుంబలి గజపతి తమ వంతుగా వాటర్, ఎలక్ట్రికల్, నిర్మాణ పనులతోపాటూ, సర్వసభ్య సమావేశానికి కూడా ఆర్థిక,తదితర సాయం అందింస్తానని హామీ ఇచ్చారు.

**కీలక దశలో ఓబీసీ**

శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో నిర్మాణం అవుతున్న సామాజిక భవనం తోపాటు... అటు ఢిల్లీలో శిష్టకరణ సామాజిక వర్గానికి ఓబీసీ లబ్ది చేకూరే సత్ఫలితాలతో చర్యలు కీలక దశకు చేరుకుంటున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొలుమహంతి ఉమామహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్టకరణ యువత సంఘం లో సభ్యులుగా చేరి మండల,పట్టణ పరిధిలో శిష్టకరణ జాతి అభివృద్ధి, సంక్షేమం కోసం భాగస్వామ్యం కావాలని సంఘ నిర్వాహణ ను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 25న నిర్వహించనున్న సమావేశానికి నగరపరిధిలో గల శిష్టకరణ సభ్యులు, బంధువులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

**సామాజిక భవన నిర్మాణం కు భాగస్వామ్యులు కండి.**

శ్రీకాకుళం నగర పరిధిలో నిర్మాణం అవుతున్న సామాజిక భవనం కు శిష్టకరణ సమాజమంతా నిధులు అందించడం తదితర సేవలు అందించడం ద్వారా భాగస్వామ్యం కావాలని శిష్టకరణ సంఘం జిల్లా అధ్యక్షులు బలివాడ మల్లేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు(వాసు) పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం సాయంత్రం నిర్వహించిన కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ భవన నిర్మాణం కు అవసరమైన నిధుల సేకరణకు అవసరమైతే దాతలను వ్యక్తిగతంగా వెళ్లి విరాళాలు కొరవలసి ఉందన్నారు. స్వచ్ఛందంగా విరాళాలు చెల్లించాలని ముందుకొచ్చిన దాతలు .. కమిటీ నాయకులను ఫోన్ ద్వారా సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు. నిధుల సేకరణ కు కమిటీ సభ్యులు సిద్ధం కావాలని కోరారు. ఇకపైన సంఘం కు చెందిన ప్రతి సమావేశాలను అసంపూర్తిగా ఉన్నప్పటికీ సామాజిక భవన ఆవరణలోనే నిర్విహిస్తామని తీర్మానించారు..

ఈసమావేశంలో సంఘం సభ్యులు, నాయకులు డాక్టర్ ఆరికితోట కనకరాజు, కల్లెపల్లి వెంకటేశ్వర రావు, ఉరిటీ చిట్టిదాస్ , నందిగం కైలాసరావు ఎస్వీడి మురళి, పెదపెంకి శ్రీరామ్ కుమార్, నౌపాడ సుధాకర్, డబ్బీరు వెంకట రావు ఆర్టీసీ బాబా, పక్కి సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు

*- మూలం: "సిక్కోలుజిల్లాశిష్టకరణాలు" వాట్సాప్*

## మున్సిపల్ చైర్మన్ ను అభినందించిన కరణాలు




బొబ్బిలి మున్సిపల్ కొత్తగా ఎన్నికైన చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ గారిని బుధవారం నాఢు కరణాలు కలసి అభినందించారు వారి నివాసంలో కలిసితిరి . బొబ్బిలి శిష్ట కరణ సంఘం ప్రెసిడెంట్ వంతరాము శ్రీరామ మూర్తి,డైరెక్టర్ పక్కి రామ కృష్ణ ఎన్. ప్రసాద రావు,పక్కి రమేష్, బగ్గం సాంబ శివరావు,బలివా డ కిషోర్, మానపురం తిరుమల రావు తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు శాలువాతో సత్కరించి అభినందించారు.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## "మహిళలు మహారాణులు" - కవిత సమ్మేళనం కి అనూహ్య స్పందన

'ఆకాశంలో సగం.. అవనిలో సగం' అంటూ మహిళాలోకం పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో దూసుకు పోతున్నారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లతో పలువురు మహిళలు అటు ప్రభుత్వ అధికారులుగా.. ఇటు ప్రజాప్రతినిధులుగా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అంచెలంచెలుగా ఎదిగుతున్నారు. అంతేకాకుండా మహిళలకు ఆర్థిక స్వావలంభన, సాధికారిత కోసం ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ఉపాధి రంగాల్లోనూ అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు. స్థానిక సంస్థల్లో ఇప్పటికే అమల్లో ఉన్న 50శాతం రిజర్వేషన్ల ఫలితంగా ఎంతోమంది మహిళలు ఇప్పుడు రాజకీయాల్లోకి వచ్చి వివిధ పదవుల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నారు.

తెలుగు భారతి సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా మహారాణి కవి సమ్మేళనం చరవాణి ద్వార గురువారం నాడు జరిగింది ఈ కార్యక్రమానికి కవులూ కవయిత్రులూ 101 మంది పాల్గొన్నారు అని ఆ సంస్థ అధ్యక్షులు పి.ఆర్.ఎస్ఎస్ ఎన్ .మూర్తి తెలిపారు ఈ కార్యక్రమంలో డెబ్బై మంది కవితా రూపంలో తెలియజేశారు.

మహిళలు మహారాణుల వెతలకతలు చెప్పిన కవులు - కేశినేని గీతాదేవి, లక్ష్మి జర్నలిస్ట్, డాక్టర్ శారద వెంకటేశ్, మాధురి ఇంగువ, ముత్యాలవారి సుమ, వై. మంజులత, గాజుల భారతి శ్రీనివాస్, మేఘన శివాణి, లక్ష్మీ పెండ్యాల, జర్నలిస్ట్, కె. శైలజా శ్రీనివాస్, కొలచన విజయ భారతి, పుల్లాభట్ల జగదీశ్వరీమూర్తి కల్యాణ్ :రాధాసురేశ్ యర్జల్, టి వి ఎస్ శ్రీదేవి, సుజాత మూర్తి ఉండవల్లి, తిరునగరి స్వాతి, మేరుగు అనూరాధ, అనసూయ ఆకాశ్ చౌహాన్, అరుణ చామర్తిముటుకూరి, బత్తిన గీతాకుమారి, ఆర్ కళ్యాణి, సుప్రియ వలిపే సత్యనీలిమ, అయిత అనిత డి.అమీర్, డి రాజ్యలక్ష్మి, కె ఎస్ ఆర్ లక్ష్మి, మంజీత, ఫ్రీలాన్సర్, ఎన్ .వాణి ప్రభ కరి, ఎస్.నాగమయూరి, ఆనం ఆశ్రిత రెడ్డి, రెడ్డి పద్మావతి, కె వెంకట లక్ష్మీ, కొమ్ము.సాగరిక, వేముల ప్రేమలత.. ఎం.పి.ఊర్మిళా జ్యోతి. కసారపు శారద, ఆకొండి (ముద్దు) వెంకటలక్ష్మి, డాక్టర్ మరుదాడు అహల్యా దేవి, బి జీవనజ్యోతి, ఎస్ రత్న లక్ష్మి, సింహాద్రి వాణి, శ్రీమతి సత్య, జోషి పద్మావతి, భారతి మీసాల, ధనాశి ఉషారాణి, రాజకుమారి, వేమూరి కమలాకర్ సుజాత, దాసరిపద్మ సీహెచ్ రజిత, వురిమల్ల సునంద, వినీల దుర్గ, రాచపూడి సునీతాదేవి యామిని, బి ఆర్ పి జ్యోత్స్న, బొబ్బిలి, పురం మంగ, కృష్ణవేణి గడవ, కాలై కవితా సుభాష్, వి విజయ శ్రీదుర్గా, మోత్కూరి సుజాత, అనిత ఫిరంగి, సావిత్రి రవి దేశాయ్, మోదేపల్లి. శీనమ్మ, బెల్లంకొండ కావ్య, జోషి మైత్రేయి, సూర్యకుమారి, బి.ఎమ్ విజయలక్ష్మి, డా. బేతా శారదాదేవి, బొల్లాప్రగడ ఉదయ భాను, జి. శాంతారెడ్డి, పల్ల భవాని, ఉదయభాను గారిది, నెల్లుట్ల సునీత, కె.సౌందర్యవతి, రాజనాల రాజేశ్వరి, కందుకూరి వాసంతిఊరు చెన్నై, జి. ఈశ్వరీభూషణం తదితరులు కవిత రూపంలో తెలియజేశారు.



## సరికొత్త ప్రేరణ

విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం కమిటీ సమావేశం ప్రధాన కార్యదర్శి హరిబాబు గారి నివాసం లో సాయంత్రం 4గంటలకు జరిగింది కరోనా 2nd వేవ్ విజృంబన దృష్ట్యా సామాన్య దూరం పాటిస్తూ సమావేశం త్వరగా ముగించాం కార్యవర్గం తదుపరి సమావేశం తేది 25.04.2021*న వివాహ వేదిక తో పాటు శిష్టకరణ కులం లో చాలా కాలం పనిచేసి ప్రస్తుత సంఘాలుకి దూరంగా ఉంటున్న కొంతమంది పెద్దలుకి ప్రేరణ కలిగే విదంగా ఉల్లాససత్కారం చేయాలని కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసింది కమిటీ సభ్యులు ల్లో కూరాడ పావని మాట్లాడుతు ఆర్థిక పరమైన సలహాలు సూచనలు అందించారు ఆలాగే కొంతమంది సంఘం పట్ల చిత్తశుద్ధి అభివృద్ధికి ఆరాటపడేవారికీ కార్యవర్గం లో స్థానం కల్పించాం కమిటీ ఏకగ్రీవ తీర్మానం తో కొత్త వాళ్ళుకి చోటు కల్పించాం వారిలో పట్నాయక్ని ఉదయభాస్కర్ బలివాడ లక్ష్మజి కుప్పిలి వెంకట సత్య వరప్రసాద్ గారికి అభినందనలు తెలుపుతూ సభ ఆమోదం తెలిపింది ముఖ్యం గా ఈ కార్యక్రమంనకు అత్యంత సన్నిహితుడు బాసూరి శ్రీనివాస్ గారు వేరే పనిపైఉండుటవలన రాలేకపోవడం నాకు కొంచం వెలితిగా అనిపించింది ఈ కార్యక్రమం లో సదాశివుని బాబురావు గారు, బలివాడ అప్పల నరసయ్యగారు హరిబాబు గారు, మూర్తి పట్నాయక్ గారు, మోహన్రావు గారు, డొంకాడ సూర్య కుమార్ సేన్ గారు,*కూరాడ* పావని గారు, శివాజి పట్నాయక్ గారు, ఉదయ్ భాస్కర్ గారు, లక్ష్మజి గారు, సత్య వరప్రసాద్ గారు పాల్గొన్నారు. మరియు మిగతా కార్యవర్గం మాకు ఫోన్ల ద్వారా సమాచారం అందించి కొత్తగా ఎన్నికైనకార్యవర్గన్ని అభినందనలు తెలియజేసారు.



## "కరుణిగరులకు బీసీ ఇవ్వాలి"

శ్రీ సుబోధ్ కాంత్ సహాయ్ గారు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డికి బీసీ ప్రాతినిధ్య లేఖ రాశారు. శ్రీ సహాయ్ గారికి మన సంఘం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాం.



सुबोध कांत सहाय
SUBODH KANT SAHAI
Former Union Minister
Government of India

5th January, 2021

I am forwarding a representation received from A.P. Karnam Abhyudaya Federation, Tirupati office bearers during my southern region tour in December, 2020 regarding include their Karanam Caste (called Karuneegar Community) in Backward Class category. Most of the people of the community (1.00 -1.50 lakh) live in Chittoor and Nellore District of Southern Andhra Pradesh.

The people of the Karuneegar or Karanams community who live in other neighboring states like Tamil Nadu and Karnataka are in the backward class category since 1993, but in Andhra Pradesh they are in O.C. category list.

I shall be grateful if you could kindly consider the request of the federation and include Karanam/Karuneegar/Ganika in Backward Class category or include in Sistakaranam caste.

Yours sincerely,
Sd/-
(SUBODH KANT SAHAI)

Shri Y.S. Jaganmohan Reddy
Hon'ble Chief Minister
Govt. of Andhra Pradesh
L-Block Secretariat,
Opposite Lumbini Park ,
Hyderabad – 500063

Copy to: Shri V. Thandava Murthy, Working President, A.P. Karnam Abhyudaya Federation, 501, Vendatramana Towers, Chennareddy Colony, Tirupati.

(SUBODH KANT SAHAI)

Add:- 302, Navsansad Vihar, Plot-4, Sector-22, Dwarka, New Delhi-110075
Tel: +91-11-28050587, 23018317, 23018318
Ranchi Office : E-39, HEC Colony, Sector-3, Dhurwa, Ranchi-834001 (Jharkhand)
Tele-fax: +91-651-2443233/2443256 / E-mail: subodhkant.sahai@gov.in

# సౌభ్రాతృత్వ పుట — శిష్టకరణం యువత

## రాష్ట్ర స్థాయి కార్యవర్గం ఎంపిక

ఆంధ్రప్రదేశ్ శిష్ట కరణం యువత నూతన రాష్ట్ర స్థాయి కార్యవర్గం ఎంపిక ఈ మధ్య జరిగింది. అధ్యక్షులు:గా నియమితులైన మానాపురం సురేష్ కుమార్ గారు ఒక ప్రకటనలో కార్యవర్గ సభ్యుల పేర్లు వెల్లడించారు.

**రాష్ట్ర స్థాయి కార్యవర్గం**

అధ్యక్షులు: మానాపురం సురేష్ కుమార్.(విశాఖపట్నం)
ఉపాధ్యక్షులు: వేణుం వీరబాబు.(రంప చోడవరం)
కార్యదర్శి: రాజ మహంతి భానుచందర్ (శ్రీకాకుళం)
సహాయ కార్యదర్శి: రఘుపాత్రుని శ్రీనివాసరావు (ఇచ్ఛాపురం)
కోశాధికారి: పట్నాయకుని మోహన రావు.(నెలిమర్ల)
ఆర్గనైజింగ్ సెక్రటరీ: బెహరా రాజేష్.(కోటబొమ్మాళి)

**ఈసీ మెంబర్స్**

అవీలాల శ్రీధర్ (చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్)
కరణం నిరంజన్(చిత్తూరు జిల్లా సెక్రటరీ)
కరణం ఏడుకొండలు(నెల్లూరు జిల్లా ప్రెసిడెంట్)
కరణం రాజేష్(నెల్లూరు జిల్లా సెక్రటరీ)
దలాయి ఎస్ వి ఆర్ సురేష్.(కాకినాడ ఇన్ ఛార్జ్)
డబ్బీరు శివకిషోర్ పట్నాయక్.(విశాఖపట్నం కో ఆర్డినేటర్)
సదాశివుని నూకరాజు.(చోడవరం ఇన్ ఛార్జ్)
నిడగంటి సునీల్ బాబు (రామభద్రపురం ఇన్ ఛార్జ్)
ఏలూరి రమేష్.(కృష్ణా జిల్లా ఇన్ ఛార్జ్)
నల్లాడ రామకృష్ణ (పిఠాపురం ఇన్ ఛార్జ్)

## రిజిస్టర్ చేయబడిన "శిష్టకరణం యువత వెల్ఫేర్ సొసైటీ"

ఈ మధ్య చురుగ్గా పని చేస్తోన్న శిష్టకరణ యువత బృందం "శిష్టకరణం యువత వెల్ఫేర్ సొసైటీ" అనే పేరుతో ఆంధ్ర ప్రదేశ్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ ఆక్ట్, 2001 కింద తమ సంఘాన్ని రిజిస్టర్ చేయించడం జరిగింది.


mee seva
మీ సేవ
AP20 29363235
GOVERNMENT OF ANDHRA PRADESH
REGISTRATION AND STAMPS DEPARTMENT
THE REGISTRAR OF SOCIETIES
VISAKHAPATNAM

Certificate of Registration

( No : 181 of 2021 )

I hereby certify that 'SISTA KARANAM YUVATHA WELFARE SOCIETY', 38-30-256/ Hussainnagar Punjab Hotel/ Marripalem/ Visakhapatnam/ Vishakhapatnam/ Andhra Pradesh/ India/ on this day registered under the Andhra Pradesh Societies Registration Act., 2001

SEAL OF REGISTRAR OF SOCIETIES VISAKHAPATNAM REGISTRATION DISTRICT ANDHRAPRADESH

REGISTRAR OF SOCIETIES
VISAKHAPATNAM

VISAKHAPATNAM
Date : 22/Mar/2021
Signature valid

Note: This is a Digitally Signed Certificate, does not require physical signature and this certificate can be verified at [illegible] by furnishing the application number mentioned in the Certificate.

### శిష్టకరణం యువత సిద్ధాంతాలు

- మన కుల జనగణన 3నుండి 4 లక్షలు అని, ఆధారపూర్వకంగా గ్రంధస్థం చేయడం. (డేటా ఎంట్రీ)
- శిష్ట కరణం యువత.... సంఘం లోనూ, ఉద్యోగంలోను, రాజకీయంగాను, స్వయం ఉపాధి రంగం లోనూ ముందు ఉండాలి.
- ఒకరికి కష్టం అంటే సహాయ పడటానికి ముందుండాలి.
- ఓబీసీ సాధన కోసం కృషి చేస్తున్న పెద్దలకు పూర్తి సహకారం అందించడం, వారు ఇచ్చిన బాధ్యతలను త్రికరణ శుద్ధిగా ఆచరించడం.
- సంఘం మనకు ఏమిచ్చింది అని కాకుండా సంఘానికి మనం ఎంతో కొంత సేవ చేద్దాం అని పనిచేయడం.
- బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో ప్రవర్తిస్తూ, మన కులగౌరవాన్ని ... సంఘంలో ఇనుమడింప జేయాలి.
- మన సాంప్రదాయాలను భావితరాలకు వారసత్వంగా అందించాలి.




శిష్టకరణం కుటుంబాలలో ఉన్న అందరి వివరాలను సేకరించడానికి గూగుల్ ఫారం ఏర్పరిచిన విషయం లేఖ పాఠకులకు తెలుసు. ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న మన సమాజ సభ్యులందరూ తమ వివరాలను నమోదు చేయాలని మనవి. *గూగుల్ ఫారం లింక్:* https://forms.gle/YpH74YsoAhMFkQJ27

# సౌభ్రాతృత్వ పుట —ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## "ఉగాది వేడుకలు"

2021 ఏప్రిల్ 14 బుధవారం నాడు "ఉగాది వేడుకలు" నిర్వహించనున్నట్లు అఖిల భారత ప్రవాసాంధ్ర శిష్టకరణాల సంఘం ప్రకటించింది. సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ లు ఫేస్ బుక్ మరియు వాట్సప్ లో విడుదల చేసిన ఒక ప్రకటనలో, పాల్గొనేవారు గాత్రం, నాట్యం, కవిత పఠనం మొదలైన వాటిలో తమ ప్రతిభను ప్రదర్శిస్తూ 3 నిమిషాల వీడియోలను అందించాలని పిలుపునిస్తారు.

నోటీస్ యొక్క పూర్తి టెక్స్ట్ పక్కన ఇవ్వబడింది. *(కేవలం టెక్స్ట్ మాత్రమే ఒరిజినల్ అని గమనించండి. కాగితం యొక్క దృశ్య చిత్రణ ఒక లేఖ సభ్యుని సృజనాత్మక ప్రయత్నం మాత్రమే.)*



AIPSKA/2021/03 Date 24.03.2021

**NOTICE**

"UGADI" (This year known as Plava nama savatsram) has been an important and historic festival of Hindus with medieval texts and inscriptions recording major charitable donations to Hindu temples and community centres on this Day.

Members are hereby informed that AIPSKA is going to organise online programme "UGADI VEDUKALU" on 14.04.2021 (Wednesday) from 6.00 pm onwards on the occasion of "UGADI", (Telugu New Year's day). All those who are interested to participate in this gala festive event may pls contribute their creative talent in vocal singing, playing instruments, Dances, Poetry etc. It should not be more than 3 minutes video clip. The videos may be sent via Whatsapp to Ms. Vandana Adivishnu (8056018566) or Ms Rajeswari Patro (9009063703).

Members are requested to kindly participate in the said programme with family, relatives and community friends & make it a grand success.

Our AIPSKA ladies wing been entrusted with the responsibility to design the programme.

ORGANISING TEAM

1. Smt. Vandana Adivishnu (Chennai, Tamilnadu)
2. Smt. Rajeswari Patro (Raipur, Chhatisgarh)
3. Smt. N. Shyamala (Raipur, Chhatisgarh)
4. Smt. Balivada Madhavi (Bhubaneswar,Odisha)
5. Smt. D. Anuradha (Kharagpur,West Bengal)
6. Smt. D. Lata (Nagpur,Maharashtra)

The online/virtual link will be circulated on 14.04.2021 AM Hrs. All are requested to kindly mark the schedule in your diary pls.

With Regards,
Hari Mohan Patro
General Secretary -AIPSKA

వాణిజ్య ప్రకటన




*ఈ హత యోగ క్లాసులు కరకవలస స్మిత గారు నిర్వహిస్తున్నారు*

వాణిజ్య ప్రకటన




*కుటస్థ యోగాలయ శ్రీ శేఖరమంత్రి కోదండ స్వరూప్ గారి శ్రీమతి శశి వదన గారు నిర్వహిస్తున్నారు.*

# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు

## మహిళా దినోత్సవ కవిత ల పోటీ

నిర్వహణ :శ్రీ బలివాడ సత్యరావు

శిష్టకరణ జాతి లో సాహిత్య రంగంలో కొంత మార్పు తీసుకొని రావాలని సదు ద్దేశ్యం తో కరోనా సమయం లో ఒక ఆలోచన తో ఈ కలం స్నేహితులు గ్రూప్ కి అంకురార్పణ జరిగింది. అందరం కలిసి ముందుకు పోదాం అన్న ఆలోచన కలసి ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అనే నమ్మకం ఆలోచనఉన్న మనవాళ్ళు, అందర్నీ ఒకే మార్గం అదే 8-3-2021 నాడు కలం స్నేహితులు ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవ కవితల పోటీ నిర్వహణలో పాల్గొన్నారు

జి యల్ యమ్ ఆర్ పట్నాయక్ గారి "సాహో మహిళా సాహో" కవితతో ప్రారంభమన అంతర్జాతీయమహిళా దినోత్సవం 2021 సందర్భంగా ప్రకటించిన కవితల పోటీలలో పాల్గొన్న కవివరేణ్యులు..సాహితీ మార్గం ఈ రంగం లో ఎంతో మంది సాహితీ వేత్తలను పరిచయం చేస్తూ, ప్రయత్నం చేస్తూ శ్రమ అనుకోకుండా ఊరు వాడ, నగరం తిరుగుతూ అందరి అభిప్రాయాలు సేకరించి అందరి సాహితీ వేత్తలకు అండగా ఉంటున్న ఈ కలం స్నేహితులు గ్రూప్ కి ఎంతో ఋణపడి ఉన్నాం ఈ గ్రూప్ లో ఎంతో మంది సాహితీ వేత్తలు, నిష్టతు లైన కవులు ఉన్నారు సాహితీ రంగలో నా లాంటి బుడి బుడి నడకలు నేర్చుకుంటున్న కవులు ఉన్నారు నాలాంటి వారిని ఎందరినో ప్రోత్సహిస్తూ మంచి సాహితీ కార్యక్రమంలు నిర్వహిస్తూన్న ఈ గ్రూప్ నిర్వాహుకులకు శుభాభినందన ముఖ్యంగా తేది 08.03.2021 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో సుమారు 40మంది కవులు తమ కవితా భావజాలాన్ని ఘులిపించారు అందరికి ఈ గ్రూప్ అడ్మిన్ గా శతకోటివందనాలు అందరు మహానుబావులే అందులో 5గురిని ప్రోత్సహక బహుమతి, ప్రశంస పత్రములు ఇవ్వాలని గ్రూప్ నిర్వహకులు నిర్ణయంచారు ఇది నిష్టతులైన సాహితీ వేత్తలచే జడ్జిమెంట్ చేయబడింది కనుక ప్రతీ ఒక్కరు మహిళా దినోత్సవం రోజు పాల్గొన్న ప్రతీ సాహితీ వేత్త కు ఈ కలం స్నేహితులు గ్రూప్ ద్వారా హృదయ పూర్వక ప్రాణామములు.

*- హరిబాబు బలివాడ*

### విజేతలు

1.శ్రీ పి లక్ష్మణరావుగారు
2.శ్రీకిమ్మి.సంతోష్ కుమార్ గారు
3.శ్రీ ములగ.రాధాకృష్ణ గారు
4.శ్రీ శివాజీపట్నాయక్ గారు
5.శ్రీమతి బి.శశికళ గారు

విజేతలకు అభినందనలు తెలియ చేస్తూ, బహుమతి తో పాటుగా ప్రశంసా పత్రం త్వరలోనే అందచేయబడును అని గౌరిప్రసాద్ కరకవలస, అడ్మిన్స్ బృందం, ప్రకటించారు.

## కవిత దినోత్సవ చిత్ర కవితలు






21/03/2021 నాడుకవిత దినోత్సవం సందర్భముగా వినూత్న రీతి లో చిత్ర కవితల రచన కు ఆహ్వానం పలికారు.

శ్రీ గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు, కలం స్నేహితుల అడ్మిన్ బృంద సభ్యుడు మాట్లాడుతూ మొత్తం 25 మంది కవులు చిత్రం పై వినూత్న రీతిలో చిత్ర కవితలు రాసి పంపించారన్నారు. వారి అందరికి పేరు పేరు న హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ చేశారు.

*- జేవీ చంద్రబాబు*

## ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా మన కళాకారులను తలచుకొంటూ...

27/03/21 నాడు ప్రపంచ రంగస్థల (నాటక) దినోత్సవం సందర్భముగా కలంస్నేహితుల అడ్మిన్ లో ఒకరైన శ్రీ సదాశివుని లక్ష్మణ్ రావు గారు తేనెతుట్టెను కదిపారు. "నాటకారంగంలో మనవారు" అని కీ.శే.కుప్పిలి వెంకటేశ్వర రావు గారి పరిచయం మొదలుపెట్టి, మిగితా నటులు వారి వారి మరియు వారి పెద్దల కళాపోషనను ఫొటోస్ ద్వారా తెలియాయపరిచి. నిజము గా మన లో ఇంతటి కళాకారులు దాగివున్నారని తెలిసి ఒకింత ఆశ్చర్యచకితులుము చెందాము. ఈ సందర్భముగా శ్రీ బలివాడ సత్యరావు గారు వక్కానిస్తూ, మనలో ఇంతమంది కళాకారులు ఉన్నారా అను సందేహం వలదు ... ఉన్నారెందరెందరో ... శిష్టకరణ కళాత్మక బంధువులందరికి ఈ రోజు ఈ విధమైన కళావేదిక ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మణరావు గారికి ధన్యవాదాలు తెలియ చేశారు.

నాటకరంగంలో పేరుపొందిన మనవాళ్ళు..

1) కీ.శే కుప్పిలి వెంకటేశ్వరరావు
2) కీ శే బెహరా సర్వేశ్వరరావు
3) కీ.శే కొండవలస లక్ష్మణరావు
4) కీ.శే కంఠిమహంతి లక్ష్మణరావు
5) శ్రీ అయ్యన్నమహంతి సత్యన్నారాయణ పట్నాయక్ వమరవల్లి.
6) శ్రీ మానాపురం సత్యన్నారాయణ- పాలకొల్లు
7) శ్రీ బి వి యన్ పాత్రో మధురవాడ
8) శ్రీ బగ్గాం సుధాకర్ గజపతినగరం
9) శ్రీ ఉరిటి మురళీమోహనరావు -పొందూరు
10) శ్రీ బలివాడ మల్లేశ్వరరావు
11) కీ. శే. అమర్నాథ్
12) శ్రీమతి శ్రీలక్ష్మి
13) కీ.శే. రాజేష్
13) కుమారి. ఐశ్వర్యా రాజేష్
14) రావు పట్నాయక్ విజయనగరం
15) శ్రీమతి బలివాడ క్రాంతి
16) శ్రీ హర్షవర్ధన్
17) శ్రీ బెహరా ప్రసాద్
18) శ్రీ గలావిల్లి జగన్మోహనరావు-గజపతినగరం
19) శ్రీ డి జి యస్ శ్రీను-గజపతినగరం
20) శ్రీ కంఠిమహంతి రామారావు-గజపతినగరం
21) శ్రీ శివ్వాం చంద్రశేఖరరావు బొబ్బిలి
22) శ్రీ ఆర్ పి పట్నాయక్
23) కీ.శే కూరాడ వాసుదేవరావు పార్వతీపురం
24) కీ.శే కూరాడ నందికేశ్వరరావు
25) కీశే చిలకలపల్లి సత్యన్నారాయణ
26) కీశే మానాపురం పట్టాభిరామయ్య
27) శ్రీ బెహరా కామేశ్వరరావు
28) కీశే బగ్గాం రామారావు
29) కీశే బగ్గాం వెంకటరమణాజీరావు
30) కీశే వైజాగ్ ప్రసాద్
31)కీ శే గణేష్ పాత్రో
32) కీ.శే ఆదివిష్ణు
33) శ్రీ పక్కి నారాయణరావు గోపాలపట్నం
34) శ్రీ ప్రతాపరావు శ్రీరామ్మూర్తి
35) కుమారి ప్రణితాపట్నాయక్ కంచరపాలెం సినిమాహీరోయిన్
36) శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ విజయవాడ సినీయాక్టర్
37) శ్రీ బలివాడ సత్యరావు,గాజువాక
38) శ్రీ బి. కె. పట్నాలుక్,రాయగడ
39) శ్రవణ్ రాయగడ,చెన్నై
40) శ్రీ డొంకాడ రామచంద్రరావు,గరివిడి.
41) శ్రీ గళావిళ్ళి సూర్యప్రకాశరావు,గరివిడి
42)శ్రీమతి జగ్గుమంత్రి శ్రావణి
43) చిllకె. జీ. యస్. శశాంక్ వర్ధన్
44) శ్రీ కొండవలస శ్రీనివాసరావు,రాయపూర్

ఎందరో... ఇంకెందరో.. నేటి యువ కళాకారులెందరో యూట్యూబులో, సినీ పరిశ్రమలో తమ నటనా కౌశలం చూపుతున్నారు. అటువంటి యువకిశోరాలకు మా శుభాకాంక్షలు.. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు..

*- జె. వి.చంద్రబాబు*



చి: కె. జి. ఎస్. శశాంక్ వర్ధన్, ఏడవ తరగతి, విశాఖ పట్నం (రాజేశ్వరి పట్నాయిక్ గారి మనవడు) స్కూల్ యూనివర్సిటీ ఫంక్షన్స్ లో భువన విజయంలో తెనాలి రామలింగడు, మయసభ దుర్యోధన ఏకపాత్ర, అల్లూరి సీతారామరాజు ఏకపాత్ర స్కూల్ స్టేజ్ మీద వేసి ఉన్నాడు.



మానాపురం సత్యన్నారాయణ పట్నాయక్ పాలకొల్లు కళాపరిషత్ వస్థాపకులు, ప్రధానకార్యదర్శి. ఉభయ గోదావరి జిల్లాల నాటక రంగం మీద పరిషత్తుల మీద విశేషమైన అనుభవం ఉన్న, స్వయంగా నటుడు, జర్నలిస్టు, పాలకొలను అనే పత్రిక వ్యవస్థాపకులు, పరిషత్ ల నాటికల సెలక్షన్ ముఖ్యుడు. ఈయన కళాకారుడిగా రెండు నంది బహుమతులు అందుకున్నారు. ఉభయ రాష్ట్రాలలో అతి పెద్ద నాటక పరిషత్ నిర్వహిస్తున్నారు. తెలుగు యూనివర్సిటీ దేశంలో ఉన్న కళాకారుల బయోడేటా లు ప్రచురిస్తే పశ్చిమగోదావరి జిల్లాలో పినిశెట్టి శ్రీరామమూర్తి గారిది మరియు వీరిది బయోడేటాలు ప్రచురించారు. నాటక రంగంలో అంతటి ప్రముఖులు. సినీనటుడు కొండవలస లక్ష్మణరావు గారిచే ఎన్నో నాటకాలు వేయించారు.

## సౌభ్రాతృత్వ పుట —బిజినెస్ మాన్



# డాక్టర్ ఆర్ వీ రమణ మూర్తికి ఈటీ ఎక్సలెన్స్ అవార్డు

లక్ష్మీ నారాయణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ ఆర్. వి. రమణ మూర్తి, ఈటి ఎక్సలెన్స్ అవార్డుగ్రహీతల్లో ఒకరుగా గుర్తించబడ్డారు. ఈ అవార్డులు వివిధ రంగాల్లో వ్యాపారస్తులు, వర్ధమాన వ్యవస్థాపకులు మరియు ప్రతిభావంతులైన నిపుణులను గుర్తించడంలో అత్యంత ప్రశంసలను పొందింది. ఈ గుర్తింపు, సృజనాత్మకత, సేవ, అంకితభావం మరియు డైనమిక్ వ్యక్తుల యొక్క అద్భుతమైన సహకారాలను హైలైట్ చేస్తుంది, వీరు తమ విజయాలు మరియు ఎదుగుదల ద్వారా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలకు సాధికారిత ప్రసాదించారు. మన సంఘ సభ్యులకు ఈ ప్రశంస రావడం మనకు ఎంతో గర్వ కారణం, మరియు తన భవిష్యత్ కృషిలో మరింత విజయం సాధించాలని లేఖ ఆకాంక్షిస్తుంది.




## మెగా ఎంటర్ ప్రెన్యూర్ కన్వర్జెన్స్

ఐక్యూబ్ బిజినెస్ సొల్యూషన్స్ వారు వైజాగు గ్రీన్ పార్కు హొటల్లో 10-4-2021 నాడు బిజినెస్ మేన్ లకు చక్కని ఈవెంటు నిర్వహిస్తున్నారు..రూ 1500/- 6000/- 10000/- ఫీజుతో మూడు పేకేజీలున్నాయి. ఎంట్రీ ఫీజు రూ800/-. మన శిష్టకరణ సభ్యులు వారి బిజినెస్ ప్రమోషన్ కోసం నిర్వాహకులను సంప్రదించండి. 9014444649 తో మనవారు మాటాడవచ్చును. నిర్వాహకులలో కొందరు కీలక సభ్యులు మన శిష్టకరణాలే.

*- సదాశివుని లక్ష్మణరావు*




ET EXCELLENCE 2021
AP & TELANGANA

Friday, 26 March, 2021
The Economic Times, Hyderabad

# Dream Big, Do Big - Sky is the limit


Rv Ramana Murthy

Dr. R.V. Ramana Murthy, Chairman and Managing Director of Lakshmi Narayana Group of Companies started his career with a decision of being an entrepreneur in 1996 and today, he is one of the most successful leading industrialists, agriculturalists, a sports enthusiast and an active contributor towards societal development.

R.V. Ramana Murthy has lived life to accomplish all that he had wanted to and has a loving family that is always by his side. His parents, wife and entire family had been a pillar support to his business wife R.Vijayalakshmi is a post-graduate in commerce and she is also a Director to the entire business group. His only son R. Akhil joined as Executive Director, Automobile division and Lakshmi Narayana Group of Companies in 2020 who holds a Master degree in International Business from Monash Business School, Monash university, Australia.

A native of Bobbili R.V. Ramana Murthy born to Sri R.J.V.S Narayana Swamy the then district treasury officer and Late R. Lakshmi Devi in Srikakulam town in Andhra Pradesh. Most of his childhood spent in different places of AP state as his father got transferred being a government employee. He holds Masters in Business, Masters in Law, Masters in Commerce and Post-graduation diploma in journalism, Post-graduation diploma in Astrology. During his studies he was a state and national player in kho-kho and also participated in all India inter universities competition from Andhra University.

R.V. Ramana Murthy chose to build his own dream instead of being hired by someone. He started off with the establishment of Lakshmi Narayana Constructions in 1996. In the year 1998, he started Lakshmi Narayana Real Estate and Infrastructure. In 2002, he started Vijayalakshmi Stone Crushers. His initiation of IT companies started in 2005 by establishing Ray Infosys, RayInfo Solutions Pvt. Ltd., in 2008 and Whurray Infotech in 2009. In the year 2010, Ramana Murthy ventured into Agricultural Food Products by the way starting RVR Food Products Pvt. Ltd.

As a result in 2011, he was conferred with Bharat Gaurav Award and International Intellectual Development Award by Global Achievers Foundation. Under his leadership, Lakshmi Narayana Constructions received CRISIL Rating SE 3B1051 in the year 2012 and 2013. Subsequently he established more business organizations into different sectors.

The journey into Automobile sector with Vasant Motors Exclusive, a multi branded luxury car services has started in the year 2018 in Visakhapatnam, AP. Few workshops in India provide Premium Car services with International standards setup like VME equipped and theirs is one amongst them. It serves branded cars like MercedesBenz, BMW, Audi, Volvo, Volkswagen, Skoda, Range Rover etc.. Vasant Motors Exclusively having trustworthy source with Dubai & German companies for all luxury car auto parts needs.

Murthy did not constrain himself to a single field that he had already attained success in. His willingness to explore and tread into every field that intrigues him is what makes him stand out. He holds key position in various State Sports Associations. He is the President of Andhra Pradesh State Cycling Association. Under his leadership, the association got affiliation from Cycling Federation of India in 2018. R.V. Ramana Murthy is the Joint Secretary of Andhra Pradesh Olympic Association in 2015. President of Andhra Pradesh Soft Hockey Association, President of Visakhapatnam District Table Tennis Association in 2014, Honourable President of Visakhapatnam District Chess Association ,and Honourable President of East Cost Chess Academy.

R.V. Ramana Murthy is a man who understands his responsibilities as an important person in the society and from the past 16 years, he has worked towards social upliftment. In 2004 and in 2006 he was involved with an NGOs as Honourable President Chairmanship, Visakha Balatejjasu and Surya Rural Development Society to work towards betterment of childcare and education. In 2006, he was further involved into Jana Chaitanya Vedika, and Sarada Mata Mahila Mandali, to increase awareness on Rights to Information Act.

As a part of social responsibility he has pledged at National Human Rights, India to protect and promote Human Rights of all, at all times. For that he got Human Rights Pledge Certificate from national human commision, India. And he has adopted the integrity pledge to central vigilence comission and got certificate from CVC.

Ramana Murthy has received numerous awards and felicitations for his achievements

- 2010 - Indian Leadership Award for Industrial Development.
- 2011 - Bharat Gaurav Award with Gold Medal from all India achievers foundation.
- 2011 - International Intellectual Development Award from International Achievers
- 2013 - International Status Award for Intellectual Development, Bangkok, Thailand. 2013 - Nominated for Economic Times Leaders of Tomorrow Award.
- 2013 - He was honored with Doctors of Honours (Business Management) by OIUCM held at Colombo, s Srilanka in world congress of integrated medicines summit.
- 2013- Nominated for Economic Times Leaders of Tomorrow Award and Indian Leadership Award for Industrial Development.
- 2016 - Achieved International achievers Award, New York.

### COVID-19 EXPERIENCE

R.V. Ramana Murthy says, "the pandemic gave us time to pass, think & research. So, many INNOVATIVE concepts were born. Our homes turned into study stations. We have learnt to adopt the technology in our real time education... it made us realise that we have to be agile and keep learning for a better tomorrow."

From the inception of Vasant Motors Exclusive in Visakhapatnam, within one year the company came into top position in South India as vendor for supplying the original spare parts at reasonable prices and also giving best services to all the customers with world class equipment. Though COVID 19 had given a hard hit to all business and establishments, salaries and employment were well maintained without any lay off. With the support of his talented and disciplined staff, he expanded Vasant Motors Exclusive they have added a new branch at Daspalla hills, in Visakhapatnam. Under his leadership "Lakshmi Narayana Constructions" is developing two major Housing Projects successfully at Madhurwada, IT hub, Visakhapatnam i.e future executive capital of Andhra Pradesh. This has marked him as an achiever in creating new jobs for unemployed during pandemic period also.

Dr.R.V.Ramana Murthy had been awarded with Doctors of Honours, Nominated for Economic Times Leaders of Tomorrow Award and Indian Leadership Award for Industrial Development in 2013.

## భువన కరణం

# మన్యం బాబు రావు - గిరిజన సంక్షేమానికి అలుపెరుగని కృషి

చేరుకోలేని గిరిజనులకు ఒక శిష్టకరణం చేసిన 35 సంవత్సరాల సేవలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. భారత రాజ్యాంగంలోని హక్కులను గిరిజనులకు అందించి వారిని సమాజ ప్రవాహంలోకి చేవడమే అతని ఏకైక నినాదం. "మన్యం బాబు రావు" అని మారుపేరుగా పిలవబడే సదాశివుని బాబు రావు గారు శ్రీకాకుళం జిల్లాకు లో రానాకు చెందినవారు. ఆటను రిటైర్డ్ SBI అధికారి.

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల యొక్క ఒడిశా-ఆంధ్ర రాష్ట్ర బోర్డర్లలో నివసిస్తున్న గిరిజన్లను చేరుకోవడానికి తన 65 సంవత్సరాల వయస్సులో ఈ రోజుకి కూడా 6-7 గంటలు నడక ద్వారా దట్టమైన అడవులలో మరియు ప్రవేశించలేని భూభాగాల్లోకి వెళతారు. అతను తన సేవలను ఉచితంగా అందిస్తారు. అతను తన జీతంలో చాలా భాగాన్ని ఖర్చు చేసారు మరియు ఈ రోజుకి కూడా గిరిజనులపై చిరునవ్వులు చూడటానికి అతని పెన్షన్ ఖర్చుచేయడమనేది అతనికి ఆనందాన్ని ఇస్తుంది. అతను వేలాది మంది గిరిజన స్త్రీలకు, పురుషులకు ఒక సంవత్సరంలో కంటిశుక్లం ఆపరేషన్ చేఇంచినప్పుడు చాలా ఆనందపడ్డారు.



బాబు రావు విగ్రహం

అతను జానపద మహిళలకు చీరలు, దుప్పట్లు మరియు వారి పిల్లలకు యూనిఫాంలు & పుస్తకాలను పంపిణీ చేసారు. అతను యువతను సమీప పట్టణాలకు తరలించి, వారిని నైపుణ్య అభివృద్ధికి కలిగించి మరియు వారిని సంపాదించే ఉద్యోగాల్లో ఉంచారు. గిరిజనులు, ఆయన చేసిన సేవలకు, ఆయన విగ్రహాలను నిర్మించి, ఆయనను వారి దేవుడిగా ఆరాధిస్తారు.

మన్యం - భారతదేశంలో ఒక భాగం, ఆయన రూపొందించిన వీడియో డాక్యుమెంటరీని ఒడిశా మాజీ సిఎం డాక్టర్ గిరిధర్ గోమాంగో విడుదల చేశారు. గిరిజన మొగ్గలు అనే మరో డాక్యుమెంటరీ కూడా ఉంది. ఈ డాక్యుమెంటరీలను భారత అధ్యక్షులు, ప్రధాన మంత్రులు మరియు రాష్ట్రాల గవర్నర్లు వివిధ



సందర్భాల్లో ప్రస్తావించారు. వెస్ట్ బ్రూక్ విశ్వవిద్యాలయం మరియు ఐడియు, యుఎస్ఎ అణగారిన వారికోసం సేవలకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేశాయి.

విశాఖ అనిముత్యం, ఆంధ్ర రత్న, నైట్ ఆఫ్ ది బ్లైండ్, సేవా తపస్వి, ఇంటర్నేషనల్ అచీవర్స్ అవార్డు అతని కీరిటంలో చేర్చబడ్డాయి.

ఉత్తేజభరచే మరియు అలసట ఎరుగని మన్యం బాబు రావును మనమందరం గర్వంగా భావిద్దాం.

*- సంకలనం: మంత్రి నరసింహ రావు*










# వివాహ వేదిక



## Vivaha Vedika
## వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.



## భావి వధువులు

| | |
|---|---|
| పేరు | అనిత |
| ఇంటిపేరు | పట్నాయకుని |
| తండ్రి పేరు | పి.రాజేశ్వర్ రావు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 9-Oct-1991 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5'3 " |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | |
| చిరునామా | H.I.G - 91; హుడా దశ -5; KURMANPALEM; |
| ఫోన్ నంబర్. | 8897415771; 8247487605 |

| | |
|---|---|
| పేరు | అనురాధ |
| ఇంటిపేరు | ర్యాలి |
| తండ్రి పేరు | కీ.శే ఆర్.హనుమంతరావు |
| గోత్రం | విశ్వామిత్ర |
| పుట్టిన తేది | 23/11/1984 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5'4 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| చిరునామా | H-లేవు: - 7-3-23 / A; PEDDHA MASEEDHU |
| ఫోన్ నంబర్. | 8309795323; 8985815344 |

| | |
|---|---|
| పేరు | ఝాన్సీ వందన |
| ఇంటిపేరు | జొష్టుమహంతి |
| తండ్రి పేరు | జె.శివప్రసాద్ |
| గోత్రం | శ్రీవాస్తవ |
| పుట్టిన తేది | 7-May-1994 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5'3 " |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి డానుబే హోమ్ లిమిటెడ్ |
| చిరునామా | GACCHIBOWLI; |
| ఫోన్ నంబర్. | 8331879702; 9908071941; |

| | |
|---|---|
| పేరు | కాంచనమాల |
| ఇంటిపేరు | ర్యాలి |
| తండ్రి పేరు | కీ.శే ఆర్.హనుమంతరావు |
| గోత్రం | విశ్వామిత్ర |
| పుట్టిన తేది | 8-Dec-1986 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5'5 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| చిరునామా | D-NO: - 7-3-23 / A; పెద MASEEDHU |
| ఫోన్ నంబర్. | 8309795323; 8985815344 |

| | |
|---|---|
| పేరు | కీర్తి లక్ష్మి |
| ఇంటిపేరు | మహంతి |
| తండ్రి పేరు | రవిశంకర్ మహంతి |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 3-Nov-1995 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5 ' |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి ఇన్స్పైర్ విజన్ |
| చిరునామా | F.NO.-411; వినయ్ BALAJINAGAR; |
| ఫోన్ నంబర్. | 90303555286 |

| | |
|---|---|
| పేరు | మణి |
| ఇంటిపేరు | బండర్ లంక |
| తండ్రి పేరు | బి.నాగభూషణరావు |
| గోత్రం | కషాబిష |
| పుట్టిన తేది | 14/11/1991 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5'7 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి |
| చిరునామా | 23 / 238-13A; మచిలీపట్నం; కృష్ణా జిల్లా |
| ఫోన్ నంబర్. | 8672224250; 9441714945 |

| | |
|---|---|
| పేరు | మౌనిక పట్నాయక్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.రాంగోపాల్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 10-Oct-1996 |
| నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5'2 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | M.TECH అధ్యయనం |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 9861879436 |

| | |
|---|---|
| పేరు | నాగలక్ష్మి |
| ఇంటిపేరు | బిరాం |
| తండ్రి పేరు | బి.సూరిబాబు |
| గోత్రం | గార్గేయ |
| పుట్టిన తేది | 22/02/1989 |
| నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5'2 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| చిరునామా | 1-7; SURYAPALEM: (P.O), విజయవాడ-521225 |
| ఫోన్ నంబర్. | 9491757297; 9004969889 |

## విశాఖ శిష్టకరణ సేవా సంఘం వివాహపరిచయవేదిక

పెళ్ళిసందడి-మీ పిల్లలకు సంబంధాలు చూస్తున్నారా? వారి వివరాలు 9-4-2021 లోగా మాకుపంపండి. (14-3-2021 నుంచి ఇంతవరకు పంపించినవారు మరలా రెండోసారి పంపవద్దు) ఉచితంగా వధూవరుల లిస్టులలో ప్రచురించి ఉచిత మెగా శిష్టకరణ వివాహపరిచయవేదిక కు హాజరయిన అందరికీ ఉచితంగా అందజేయడం జరుగుతుంది. మీరు పంపవలసిన వధూవరులవివరాలు:

1 Name 2 Father name 3 Gotram 4 Star 5 Date of birth
6 Education /job /place 7 Hight /colour 8 Contact no 9 Address

ఈ వివరాలు

1) 8309795323 నెంబరుకి వాట్సాప్ లోగాని / యస్ యమ్ యస్ లో గాని పంపండి. లేదా
2) ఈమెయిల్ లో కూడా పంపించవచ్చును. ramasridhar2013@gmail.com కి పంపండి.

విశాఖ శిష్టకరణ సేవా సంఘం- కంచరపాలెం మరియు అఖిల భారత శిష్టకరణ వివాహ పరిచయవేదిక వారి ఆధ్వర్యంలో త్వరలో ఉచిత మెగా శిష్టకరణ వివాహపరిచయవేదిక నిర్వహించబడుతుంది. మరిన్ని వివరాలకు 9177447083 నెంబరుకి ఫోన్ చేయగలరు.

## మాట్రిమోనియల్ బుక్ లెట్ విడుదల చేయనున్న ఒడిశా

సిస్టాకరణ్ అసోసియేషన్, భువనేశ్వర్, ఒడిషా, పూర్తి స్థాయి సైజు కలర్ ఫోటోలు మరియు పెళ్లి సమాచారం తో వధువులు మరియు పెండ్లికొడుకుల యొక్క పెద్ద డేటా బుక్ తయారు చేయడానికి మరియు దీనిని వివహ పరిచయ పత్రిక 2021 గా విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తోంది. రిజిస్టర్ చేసుకున్న వారు పిడిఎఫ్ ఫైలును పొందుతారు, ఇది శీతల్ షష్టి, జూన్ 15, 2021నాడు విడుదల చేయబడుతుంది.

ఆసక్తి గల బంధువులు sistakaranbbs@gmail.com కు ఇమెయిల్ ద్వారా మాట్రిమోనియల్ డేటా మరియు పూర్తి సైజు ఇమేజ్ లను పంపాలి.

# వివాహ వేదిక



## భావి వరులు

| | |
|---|---|
| పేరు | భాస్కర్ వెంకట కళ్యాణ్ |
| ఇంటిపేరు | కంటుమంత్రి |
| తండ్రి పేరు | జగన్ మోహన్ రావు |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 5-Jan-1992 |
| నక్షత్రం | పూర్వాషాడ |
| ఎత్తు | 5'4 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | సాఫ్ట్వేర్ OPTUM గ్లోబల్ సొల్యూషన్స్ హైదరాబాద్. |
| చిరునామా | హైదరాబాద్ |
| ఫోన్ నంబర్. | 9100867857 |

| | |
|---|---|
| పేరు | చంద్రమౌళి పట్నాయక్ |
| ఇంటిపేరు | దవ్వీరు |
| తండ్రి పేరు | డి.కృష్ణారావు |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 2-Jul-1978 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5'5 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి SYMBIOCIS |
| చిరునామా | హైదరాబాద్ SIMBIOSIS క్యాంపస్ |
| ఫోన్ నంబర్. | 7013942649 |

| | |
|---|---|
| పేరు | చంద్రశేఖర్ |
| ఇంటిపేరు | మద్దువ |
| తండ్రి పేరు | రవి శంకర్ పట్నాయక్ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 4-Dec-1988 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5'8 " |
| రంగు | |
| వృత్తి | PVT. ఉద్యోగి అల్ట్రాటెక్ సిమెంట్ |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 6305742001 |

| | |
|---|---|
| పేరు | గణపతి రావు |
| ఇంటిపేరు | మంత్రి |
| తండ్రి పేరు | ఎం.వెంకట్రావ్ |
| గోత్రం | కౌండిన్య |
| పుట్టిన తేది | 10-Sep-1983 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5'2 " |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి BRANDIX CO.POODIMADAKA, |
| చిరునామా | 13/173; BC పేట; వైజాగ్ |
| ఫోన్ నంబర్. | 9248591720; 8790510754; |

| | |
|---|---|
| పేరు | నాగదుర్గాప్రసాద్ |
| ఇంటిపేరు | బిరాం |
| తండ్రి పేరు | బి.సూరిబాబు |
| గోత్రం | గార్గేయ |
| పుట్టిన తేది | 6-Oct-1986 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | 5'3 " |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి కాఫెమిని - హైదరాబాద్ |
| చిరునామా | H.NO - 1-7; GOLLEMPUDI (P.O); |
| ఫోన్ నంబర్. | 9491757297: |

| | |
|---|---|
| పేరు | నీలాచలం పట్నాయక్ |
| ఇంటిపేరు | బిహారా |
| తండ్రి పేరు | శ్రీ మల్లేశ్వరరావు బి. |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 25/07/1986 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5'8 "లేదా 168 Cm |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | GOVT. సర్వీస్ భారత |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 6303023529; 9346810618; |

| | |
|---|---|
| పేరు | రవీంద్ర |
| ఇంటిపేరు | ఉద్ధవేలు |
| తండ్రి పేరు | వి.ఎల్.ప్రసాద్ |
| గోత్రం | కశ్యప |
| పుట్టిన తేది | 15/03/1990 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | 5'4 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి KARVY |
| చిరునామా | ఫ్లాట్ NO.:-302;NIDHI అర్కేడ్; |
| ఫోన్ నంబర్. | 9059166646, |

| | |
|---|---|
| పేరు | సాయి మణికంఠ రాహుల్ |
| ఇంటిపేరు | భట్లాంకి |
| తండ్రి పేరు | బి.వెంకట రమణారావు |
| గోత్రం | విశ్వవసు |
| పుట్టిన తేది | 30/12/1993 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5'10 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి సైబర్ ఆర్క్స్; హైటెక్ సిటీ; |
| చిరునామా | F.NO: - G 206; విహార్ APTS; తమ్మువ |
| ఫోన్ నంబర్. | 9959579081; 9160478070; |

| | |
|---|---|
| పేరు | సతీష్ |
| ఇంటిపేరు | యేలూరి |
| తండ్రి పేరు | వై.సత్యనారాయణ |
| గోత్రం | ధనరిషి |
| పుట్టిన తేది | 2-May-1987 |
| నక్షత్రం | మృగశిర |
| ఎత్తు | 5'6 " |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | సాఫ్ట్వేర్ నిఘందన X సెల్ మొబైల్ సొల్యూషన్స్ |
| చిరునామా | ALWYIN కాలనీ, HYD |
| ఫోన్ నంబర్. | 9.95116E+29 |

| | |
|---|---|
| పేరు | సత్యప్రసాద్ |
| ఇంటిపేరు | భాసురు |
| తండ్రి పేరు | బి.వేణుగోపాలరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 28/04/1992 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5'6 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి హెచ్డిఎఫ్సి ERGO |
| చిరునామా | H-లేవు: -10-1-887 / B; AC గార్డ్స్; |
| ఫోన్ నంబర్. | 9849672549; 9398661565 |

| | |
|---|---|
| పేరు | శేషరాజు |
| ఇంటిపేరు | మంత్రి |
| తండ్రి పేరు | శ్రీ ఎం.వెంకట్రావ్ |
| గోత్రం | కౌండిల్య |
| పుట్టిన తేది | 12-Aug-1997 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5'11 " |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | PVT. ఉద్యోగి యాక్షన్ నిర్మాణం EQPT |
| చిరునామా | బెంగుళూర్ |
| ఫోన్ నంబర్. | 868803523; 8106974231 |

| | |
|---|---|
| పేరు | శ్రీనివాసరావు |
| ఇంటిపేరు | వప్పంగి |
| తండ్రి పేరు | వి.సూర్యరావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 21/04/1991 |
| నక్షత్రం | -KUMBHALAGNAM |
| ఎత్తు | 0 |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | సాఫ్ట్వేర్ INFOSIS |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 9100867857 |









## మన వారసత్వ సంపద

# గోదావరి జిల్లాలను 'అన్నపూర్ణ' లా మార్చిన ఇంజినీరు - వీణం వీరన్న

కాటన్ దొర అంటున్నామే గానీ ఆయనకు సహకరించిన తొలి తెలుగు ఇంజనీర్ వీరన్న గారిని విస్మరిస్తే ఎలా.. ? కొన్ని విషయాలను గూగుల్ నుండి సేకరించాను

కింద మేటర్ చూసి సగం మందికి పైనే పూర్తిగా చదవను కూడా చదవరు ... కానీ ఈ పోస్ట్ చూసిన ప్రతి ఒక్కరూ చదవాల్సిన, తెలుసుకోవాల్సిన విషయం ఇది ...

మన గోదావరి జిల్లాల ప్రాంతాలు ఈరోజు సస్యశ్యామలంగా ఉన్నాయంటే దానికి #ధవళేశ్వరం దగ్గర ఆనకట్ట కారణం మరి దానికి కారణం ఎవరు అంటే మనం టక్కున శ్రీ సర్ ఆర్థర్ కాటన్ ( #కాటన్_దొర ) గారు అని తడుముకోకుండా చెప్పేస్తాం. ఈ గోదావరి జిల్లాలను 'అన్నపూర్ణ' లా మార్చిన కాటన్‌దొర గారికి వెన్నెముకలా నిలిచిన ఇంజినీరు ఎవరు అంటే దాదాపు చాలా మందికి తెలియదు.

చరిత్ర 'చీకట్ల'లో కలసిపోయిన ఆయన పేరే శ్రీ #వీణం_వీరన్న గారు ... ఎక్కడో బ్రిటిష్ వారు అయిన కాటన్ దొర కు తనది కాని ప్రాంతంలో, తన భాష కాని వాళ్లతో అంత పెద్ద నిర్మాణ పనిని తలకెత్తుకున్న ఆయనకు తలలో నాలుకలా నిలిచారు వీరన్న గారు ... కాటన్ దొర గారికి వీరన్న గారు సాయం రాకపోతే ధవళేశ్వరం ఆనకట్ట ఎప్పటికి పూర్తయ్యేదో అన్నది ప్రశ్నర్థకం ...!!

శ్రీ వీణం వీరన్న గారు వీరరాఘవమ్మ, కొల్లయ్య దంపతులకు 1794, మార్చి 3న జన్మించారు... తండ్రి కొల్లయ్య మచిలీపట్టణంలో బ్రిటిష్ ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగిగా చేసేవారు... దాంతో వీరన్న గారిని తల్లితోపాటు #రాజమండ్రిలో బంధువుల ఇంట్లో విడిచి ఉండేవారు... అలా వీరన్న గారి ప్రాథమిక విద్యను రాజమండ్రిలో పూర్తి చేసుకున్నారు. ధవళేశ్వరానికి చెందిన శ్రీమతి వెంకాయమ్మ గారితో వీరన్న గారికి వివాహమైంది. వారికి వెంకటరత్నం, జనార్దనస్వామి, కొల్లయ్య, సీతారామస్వామి, బాపమ్మలు సంతానం.

మచిలీపట్టణం ఆంగ్లోఇండియన్ కళాశాలలో ఉన్నత విద్యను పూర్తిచేసిన వీరన్న గారు, తన తండ్రి సూచన మేరకు ఇంజినీరింగ్ చదివేందుకు బెంగాల్ వెళ్లారు. అప్పుడు ఆంగ్లేయుల ప్రధాన పాలన కేంద్రం కలకత్తా ... ఇంజినీరుగా ఆయన శిక్షణ మాత్రం మద్రాసులో సాగింది.

1840 నాటికి #రాజమండ్రి వచ్చి నీటిపారుదల శాఖలో ఉద్యోగ జీవితం మొదలుపెట్టారు. ఆ సమయంలోనే... 1844లో గోదావరి పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన శ్రీ ఆర్థర్ కాటన్ గారితో #వీరన్న గారికి పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి కాటన్ దొరకు సహాయకుడిగా వీరన్న కొత్త జీవితాన్ని ప్రారంభించారు. కాటన్ దొర నివాస వ్యవహారాలు, నౌకర్లు, ఆరోగ్య, ఆహార విషయాల్లో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవడం లాంటివి వీరన్న గారే చూసుకునేవారు. తనకంటే వయసులో పెద్దవాడైన వీరన్న గారిని కాటన్ దొర సోదర సమానుడిగా గౌరవించేవారు ....

ప్రయాణ సౌకర్యాలు అంతగాలేని ఆ కాలంలో... కాటన్ దొర తో పాటు గోదావరి తీరం వెంబడి కాలినడకన, గుర్రాల మీద వెళ్తూ ఆనకట్ట నిర్మాణ పనులను #వీరన్న గారు పర్యవేక్షించారు. రాజమండ్రి నుంచి అటు గోదావరి పుట్టే త్ర్యంబకం., ఇటు సముద్రంలో కలిసే వరకు దాదాపు 1500 కిలోమీటర్ల ఎగువ దిగువ పరివాహక ప్రాంతాల్లో కాటన్ దొర విస్తృతంగా పర్యటించారు. ఆ సమయంలో వీరన్న గారు ఆయన వెన్నంటి ఉన్నారు. భోజన సదుపాయాలు లేని మార్గాల్లో నెలల తరబడి ప్రయాణించిన వారిద్దరూ ... అరటి, మామిడి, జామపండ్లు తింటూ, గోదావరి నీళ్లు తాగుతూ ముందుకు సాగిపోయేవారు.

ఆనకట్ట నిర్మాణం సమయానికి తూర్పు- పశ్చిమ గోదావరి, #కృష్ణా_జిల్లాలు కలిసి రాజమండ్రి జిల్లాగా ఉండేవి. బ్రిటిష్ కాలంలో దేశాన్ని ఎన్నో కరవులు పీడించాయి. ఓ వైపు గోదావరి, కృష్ణా నదుల నీళ్లు వృథాగా సముద్రంలో కలిసేవి. మరోవైపు ప్రజలు కరవుల బారినపడి తీవ్ర ఇక్కట్ల పాలయ్యేవాళ్లు..

దానితో ఈ నదుల నీళ్లను వ్యవసాయ అవసరాలకు వినియోగించుకునేలా చేయాలని సంకల్పించింది ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వం. ఈ పనిని కాటన్ దొర గారిని నియమించింది... దీనికోసం ప్రణాళిక సిద్ధం చేసుకుని కాటన్ గారితో కలిసి వీరన్న గారు మారుమూల ప్రాంతాల్లో సంచరిస్తూ ఆయా ప్రాంతాల రైతులను చైతన్యపరిచారు.

ఆనకట్ట పనులు ప్రారంభమైన తొలినాళ్లలో గోదావరి జిల్లాల నుంచి పనిచేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. దానితో ఒడిశా, బెంగాల్‌ల నుంచి వందలమందిని ధవళేశ్వరానికి రప్పించారు. వీరన్న గారు వాళ్లకు కావాల్సిన శిక్షణ ఇస్తూ రోజువారీగా చెల్లించే కూలీ డబ్బుల్ని నిక్కచ్చిగా ఇచ్చేవారు . ఇది గ్రహించిన గోదావరి ప్రజలే కాకుండా కృష్ణా, గుంటూరు శ్రామికులు కూడా తమంత తాముగా ఆనకట్ట నిర్మాణానికి ముందుకువచ్చారు. వీరన్న గారు తన కుటుంబానికి ఉన్న పలుకుబడి పరిచయాలతో మన్యప్రాంతం కోయవారిని కూడా ఆనకట్ట పనులకు కూడగట్టారు. పనికి కొత్తయిన వాళ్లకు తగిన శిక్షణ ఇప్పించారు. కూలీలను ఉత్సాహపరిచేందుకు... పనిచేయని ఆదివారం కూలి సొమ్మును కూడా శనివారం సాయంత్రమే ఇచ్చేవాళ్లు. ఇది కూలీల్లో ఆనకట్ట నిర్మాణ అధికారులంటే విశ్వాసం పెరిగేలా చేసింది. వీరన్న గారు శ్రామికుల కోసం గోదావరి తీరాన నివాసాలు ఏర్పాటు చేసి వాళ్ల ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. మొత్తానికి 1851 నాటికి పదివేల మందికి పైగా శ్రామికులను సమకూర్చి ఈ మహాయజ్ఞం పూర్తయ్యేలా చేశారాయన.




1848, 1851లలో ప్రభుత్వం నుంచి సొమ్ము రావటం ఆలస్యమైనా పనులు ఆగకుండా శ్రామికులను వీరన్న గారు ఉత్తేజపరిచారు. వారికి కూలీ సొమ్ము చెల్లించి అటు అధికారులు, ఇటు శ్రామికులు ఒకరికొకరు సహకరించుకునేలా చేశారు. అప్పట్లో గోదావరి తీరపు జమీందారుల్లో కొంతమంది అభివృద్ధి వ్యతిరేకులు ఉండేవాళ్లు. దానికితోడు ఆనకట్ట నిర్మాణానికి కంకణబద్ధులైన కాటన్ దొర, వీరన్న గారి పట్ల ఆంగ్లేయ ( బ్రిటిష్ ) అధికారులకు అసూయ ఏర్పడింది. దాంతో వాళ్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసేవాళ్లు. వీటివల్ల ఒకానొక సందర్భంలో ఆనకట్ట నిర్మాణం ఆగిపోయిందనే వదంతులు కూడా వచ్చాయి. అలాంటి సమయంలోనూ వీరన్న గారు, కాటన్ దొరల మీద ఉన్న గౌరవం, విశ్వాసం శ్రామికులతో ఏ ఆటంకాలు లేకుండా పనిచేయించింది. ఇదంతా గమనించిన ప్రభుత్వం తన అభిప్రాయాన్ని మార్చుకుని ఆనకట్ట నిర్మాణానికి కావాల్సిన డబ్బు, ముడిసరకులను ఎప్పట్లా సరఫరా చేసింది.

చివరికి 1852 మార్చి 31 నాటికి పని పూర్తయింది. ఆనకట్ట పూర్తయ్యాకే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పేర్లు వాడుకలోకి వచ్చాయి.

వీరన్న గారి సహకారం, కృషి, పట్టుదల, నిజాయతీ, అంకితభావం కారణంగానే తన కల నెరవేరిందని గ్రహించిన కాటన్ దొర ఆంగ్లంలో స్వదస్తూరితో 'శ్రీ వీణెం వీరన్న అనే హైందవ పురుషోత్తముడు నాకు లభించకుండా ఉండి ఉంటే, నేను అనుకున్నట్లుగా ఇంతవేగంగా గోదావరి ఆనకట్టను పూర్తిచేయలేక పోయేవాణ్ని' అని రాసుకున్నారు. ఇంతేకాకుండా వీరన్న గారి శ్రమకు ప్రతిఫలంగా ... ఆయనకు ఇంకా ఏదైనా మేలు చేయాల్సిందిగా ఈస్టిండియా కంపెనీని, విక్టోరియా మహారాణిని అభ్యర్థించారు.

దాని ఫలితంగా కంపెనీ ఆనకట్టకు సమీపంలో ఉన్న మెర్నిపాడు గ్రామశిస్తును (ఆ రోజుల్లో రూ.500కు పైగా) వీరన్నకు శాశ్వతంగా దఖలుపరిచింది. అంతేకాదు ఆయనకు '#రాయబహుదూర్' బిరుదునిచ్చి సత్కరించింది... ఆనకట్ట నిర్మాణ సమయంలో అనేక పర్యాయాలు కాటన్ దొర అస్వస్థతకు గురయ్యారు. ఆస్ట్రేలియా, లండన్‌లకు నెలల తరబడి వెళ్లేవారు. అయినా వీరన్న గారు కూలీలను సమన్వయపరుస్తూ నిర్మాణ పనులు సమర్థంగా నిర్వహించారు. నిర్మాణ సమయంలోనూ, అనంతరం కురిసిన వర్షాల కారణంగా గోదావరికి వరదలు వచ్చి... చిన్నాపెద్ద ప్రమాదాలు వచ్చి పడినా సకాలంలో ప్రభుత్వం ఆనకట్టకు తగిన మరమ్మతులు చేపట్టేలా చేశారాయన.

1852లో ఆనకట్ట నిర్మాణం పూర్తయిన నాటినుంచి 1867లో మరణించేవరకు ధవళేశ్వరం హెడ్‌లాక్ క్వార్టర్సే వీరన్న గారి చిరునామాగా ఉంది. ఆయన కోరిక మేరకు నేటి ధవళేశ్వరం హెడ్‌లాక్ ప్రాంతంలోనే ఆయన పార్థివ దేహానికి దహన సంస్కారాలు జరిపి అస్తికలను గోదావరిలో నిమజ్జనం చేశారు. అంతేకాదు ఆయనను దహనం చేసిన ప్రాంతంలో ఉన్న రాతిగోడ మీద వీరన్న గారి పేరును ఆంగ్లంలో "వి.వీరన్న ,., రాయ్‌బహదూర్,, సబ్‌ఇంజినీర్, 1867' అని చెక్కించారు అప్పటి ఆనకట్ట ఉద్యోగులు. ఇప్పుడు ఆ ప్రదేశం పిచ్చిమొక్కలతో నిండిపోయింది. 1940లో బులుసు సాంబమూర్తి కాటన్ దొర విగ్రహం దగ్గరే వీరన్న గారి వివరాలు తెలిపే శిలాఫలకాన్ని చెక్కించారు.

1986లో వచ్చిన వరదలో కాటన్ దొర విగ్రహంతోపాటు ఈ శిలాఫలకం కూడా కొట్టుకుపోయింది. 1988లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు గారి ప్రోద్బలంతో ధవళేశ్వరం బ్యారేజీ దగ్గర నిర్మించిన 'కాటన్ మ్యూజియం'లో వీరన్న గారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఇప్పుడది మసకబారిపోయింది. తనకెంతో సాయమందించిన వీరన్న గారిని కాటన్ దొర మరచిపోలేదు. కానీ మనం మర్చిపోయాం.

ఇలాంటి మహానుభావుల గురించి చెప్పుకోవడం ఎంతో అదృష్టం ., అయితే భావి తరాలకు ఇలాంటి గొప్ప వారి గురించి తెలిసేలా ప్రభుత్వాలు ఆయన విగ్రహాన్ని ఏర్పరిచి ., ఆయన జీవితచరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి.

అన్నం పెట్టిన మనిషిని గౌరవించడమంటే .... మనల్ని మనం గౌరవించుకోవడమే కదండి

# ఆధ్యాత్మిక చింతన

ఒక ధార్మిక హిందువు యొక్క జీవితకాల లక్ష్యం విముక్తిని సాధించడం, మరియు జీవిత-మరణ చక్రాల నుండి విముక్తి పొందడం. దాని కోసం అనేక పద్ధతులు ఏర్పాటు చేయబడ్డాయి. విముక్తి అనే భావన సింధు ప్రాంతంలోని ఇతర మతాలలో కూడా వివరించబడింది, ఒకరు తన గురువు నిర్దేశించిన సూత్రాలను అనుసరించినప్పుడు విముక్తిని పొందుతారు. విముక్తిని పొందినప్పుడు విశ్వంలోని ఏకత్వం అన్న సర్వజ్ఞానం గ్రహించి, సాధకుల ఆత్మ అంతిమ వాస్తవికతతో ఏకం అవుతుంది. దీనిని సాధారణంగా యోగా అంటారు. వాస్తవానికి సాధనను కూడా యోగా అని పిలుస్తారు. విస్తృత చర్చ కొరకు ఈ పద్ధతులు (సాధన) ప్రధానంగా భక్తి యోగ, జ్ఞాన యోగ, కర్మ యోగా, హఠ యోగా అని వర్గీకరించబడ్డాయి. సాంప్రదాయకంగా సనాథన ధర్మ అనుచరులు, గురు పరంపరను బట్టి ఈ పద్ధతుల యొక్క అనేక రూపాలను గుర్తించి, వాటిని సాధన చేయడం ద్వారా విజ్ఞానం యొక్క ఉన్నత స్థితులను సాధిస్తారు. ఆధునిక అమరికలలో సాధకులు ఈ సూత్రాలన్నింటినీ కలిపి అనుసరిస్తారు. ఇతర సూత్రాలపై శ్రద్ధ చూపకుండా ఒకటే సాధన చేయలేరు.

భక్తి మార్గంలో సాధకులు పరమాత్మునితో ఏకం కావాలనే లక్ష్యంతో దేవుని పట్ల తీవ్రమైన భక్తిని కలిగి ఉంటారు. ఈ భక్తికి భక్త రామ్‌దాస్ ఒక శాస్త్రీయ ఉదాహరణ. జ్ఞాన మార్గం అన్ని పద్ధతులకు ఉన్నతమైనదిగా పరిగణించ బడుతుంది. దీనిని ఉపనిషత్తులు మరియు ఇతర స్మృతుల వంటి హిందూ కానానికల్ గ్రంథాలలో వివరించబడింది. వేదాలలో వివరించిన అద్వైత యొక్క ప్రాథమిక భావనను సాధకులు గ్రహించాలి. కర్మ మార్గం అంటే, అభ్యాసకులు ప్రాపంచిక జీవితాన్ని ధార్మిక మార్గంలో, ఆచారాలు చేయడం ద్వారా, మరియు మంచి కర్మలు ఆచరించడం ద్వారా నిర్మలమైన మనస్తత్వముని సాధించి, మరణము తరువాత ముక్తిని పొందెదరు. పతంజలి హఠ యోగా యొక్క అష్టాంగ సూత్రాలను నిర్దేశించింది. హఠ యోగను యమ, నియామ, ఆసన, ప్రాణాయామ, ప్రతిహార, ధరణ, ధ్యాన, సమాధి అని పిలువబడే 8 విభాగములుగా నిర్దేశించారు.

ఈ సాధనలకు ఒక వార్తాలేఖలో కవర్ చేయలేనివి చాలా ఉన్నాయి. తరువాతి సంచికలలో, యుగ యుగాల పరిజ్ఞానాన్ని చర్చించే ప్రయత్నం చేయ బడుతుంది.



*గిరిధర్ గారు, జ్ఞానోదయ గురువులు శ్రీ బదరీనాయంజీ మరియు లెస్లీ టెంపుల్ థర్స్టన్ ఆశీర్వదించిన ఒక ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

# ఐక్యవేదిక విశేషాలు

## మన కార్యక్రమాల ప్రగతి

వారపు సమావేశాలు: మార్చి 6వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన కవితా కార్యక్రమం, దాదాపు 60 మంది పాల్గొన్నారు, వారిలో సగం ఇతర కులాల కు చెందిన వారు. 20వ తేదీనాడు, 'స్వల్పకాలిక & దీర్ఘకాలిక లక్ష్యాలు, ప్రాంతీయ నాయకత్వం, సమిష్టి చర్యలు మరియు సహకారం, సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రోత్సహించడం" అనే అంశంపై, మన సంఘంలోని అన్ని స్థాయిల నాయకత్వం పాల్గొనగా, చర్చిండం జరిగింది. 27న ఉగాది కి సంబంధించిన ప్రణాళికల గురించి మాట్లాడాము.

సాంఘిక మధ్యమ విస్తరణ: మార్చి నెలలో ఒక ముఖ్యమైన పురోగతి, మన సాంఘిక మధ్యమ విస్తరణ కొరకు ఒక టీమ్ ని గుర్తించడం. ఇప్పటికే ఇక్యవేదిక డిజిటల్ టీమ్ తో పనిచేస్తున్న స్కిల్స్ అండ్ ఎంటర్ ప్రెన్యూరియల్ టీమ్, మరియు వివాహ వేదిక టీమ్ లతో ఇప్పుడు సోషల్ మీడియా టీమ్ కలిసి మన సమాజంలో ఐక్యవేదిక కార్యక్రమాలను విస్తరింప చేయడంలో లేఖ టీమ్ కు తోడవుతుంది.

సోషల్ మీడియా టీమ్ యొక్క కార్యకలాపాల యొక్క కీలక ఫలితం, ఉగాది సమయంలో మన వెబ్ సైట్ లాంఛ్ ప్రతిపాదన, వెబ్ సైట్ మ్యాట్రిమోనియల్స్ కొరకు ఇంటరాక్టివ్ పోర్టల్ ని కూడా కలిగి ఉంటుంది. ఇవే కాక, ఈ టీమ్ ప్రజారంజక సాంఘిక మధ్యమాలపై కూడా ఐక్యవేదిక చురుకుగా ఉండటం కొరకు పనిచేస్తోంది.








ఐక్యవేదిక డిజిటల్ టీమ్

facebook https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

YouTube https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ జట్టు

| గౌరవ సంపాదకులు | ఉప సంపాదకులు | సహ సంపాదకులు | సహ సంపాదకులు | కవర్ డిజైనర్ | సంపాదకులు-ప్రచురణకర్త |
|---|---|---|---|---|---|
|  |  |  |  |  |  |
| సదాశివుని లక్ష్మణ రావు | అనంత ప్రసాద్ డొంకాడ | రవి కరకవలస | చంద్రబాబు జేవీ | రమాకాంత్ ఉరిటి | నరహరినాథ్ శేఖరమంత్రి |
| 92477 83307 | 99634 36716 | 96522 33372 | 80748 00939 | ఆంధ్ర ప్రదేశ్ | 98814 03533 |
| | globalsistakaranam@rediffmail.com | GE.Kravi@gmail.com | jvcbabu@gmail.com | 70131 07433 | naraharinath@hotmail.com |

### కరస్పాండెంట్ల బృందం

| | | | | | |
|---|---|---|---|---|---|
|  |  |  |  |  |  |
| సత్యనారాయణ మూర్తి పి. | మహేశ్వర్ నాగమంత్రి | శ్రీనివాస లుంబూరు | బాల గంగాధర్ మంత్రి | నరసింహారావు మంత్రి | నరేష్ దశమంత్రి |
| తెలంగాణ | ఛత్తీస్ గఢ్ | ఛత్తీస్ గఢ్ | పశ్చిమ బెంగాల్ | తెలంగాణ | తెలంగాణ |
| 95058 13468 | 98930 31580 | 78694 79400 | 90467 86101 | 87127 15448 | 96405 67625 |

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్ధన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.